epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక | తెలుగు దినపత్రిక

సంపుటి : 18 | సంచిక : 261 | ఎడిటర్ : విక్రం కుమార్ | శుక్రవారం 30, మే 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 8 | వెల: రూ.5

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

# వస్తుందో.. లేదో వీసా!

**అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ.10 వేల పరిహారం**

- తాత్కాలికంగా స్లాట్లు నిలిపివేసిన అమెరికా
- ఇప్పటికే బుక్ అయిన వారికి ఇంటర్వ్యూలు యథాతథం
- ఇక నుంచి దరఖాస్తు చేసుకునే వారికే కష్టం
- విద్యార్థుల్లో ఆందోళన

**మే 29, సమయం న్యూస్, హైదరాబాద్:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలతో ఉక్కిరిబిక్కిరవుతూ ఇప్పటికే సగం మంది భారతీయ విద్యార్థులు అమెరికా చదువులను వాయిదా వేసుకోగా.. ఎలాగోలా నెట్టుకొద్దామని సిద్ధమైన వారికీ తాజాగా మరో గండం వచ్చిపడింది. పరిస్థితులు మారతాయన్న ఆశతో కొందరు.. పార్ట్‌టైమ్ ఉద్యోగాలు అవసరం లేదని, చదువుకే ప్రాధాన్యమని మరికొందరు.. ఇలా క్లిష్టపరిస్థితుల్లో ధైర్యం చేసి అగ్రరాజ్యంలో చదువుకు సై అన్న వారిలో దాదాపు సగం మందిని వీసాల తాత్కాలిక నిలిపివేత నిర్ణయం షాక్‌కు గురిచేస్తోంది. విద్యార్థుల సామాజిక మాధ్యమ ఖాతాలను క్షుణ్నంగా పరిశీలించాలని భావిస్తున్న అమెరికా.. అందుకు అవసరమైన సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసే వరకు వీసాల బుకింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో మళ్లీ స్లాట్లు ఎప్పుడు అందుబాటులోకి తెస్తారో తెలియక విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

తరువాయి 2లో






## భక్తుల లెక్క.. ఇక పక్కా!

- తిరుమలలో క్యూలైన్‌లోని భక్తులను ఎప్పటికప్పుడు లెక్కించే ఏర్పాట్లు చేస్తున్న తితిదే

2లో

## ముష్కరులను ఎగదోస్తే
# ఉగ్ర నరసింహావతారమే



- ఇప్పటికే మూడుసార్లు మన సైనికశక్తి రుచిచూపించాం
- పాక్‌ను ఉద్దేశించి ప్రధాని మోదీ వ్యాఖ్యలు

అలీపుర్‌ద్వార్: ఉగ్రవాదుల్ని పెంచి పోషించి పొరుగుదేశాలపైకి ఉసిగొలిపితే భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుందని ప్రధాని మోదీ మరోసారి గట్టిగా హెచ్చరించారు. పశ్చిమ బెంగాల్‌లోని అలీపుర్‌ద్వార్‌లో గురువారం నిర్వహించిన

తరువాయి 2లో

## కేరళలో కుండపోత వానలతో విధ్వంసం

- అనేక ప్రాంతాల్లో నిలిచిన విద్యుత్ సరఫరా
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- ఎనిమిది జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ



2లో

## భారాసను..
# భాజపాకు అప్పగించే కుట్ర

- నేను జైల్లో ఉన్నప్పుడు ఈ ప్రతిపాదన తీసుకొచ్చారు
- అప్పడే బలంగా వ్యతిరేకించా
- మరి ఇప్పుడెందుకు అంత బలహీనత?
- పార్టీ బలోపేతం కోసం నేను రాసిన లేఖను లీక్ చేసిందెవరు?
- నన్ను మాటలంటున్న నాయకులు.. కేసీఆర్ నీడలో పనిచేశారే తప్ప వ్యక్తిగతంగా చేసిందేముంది?
- మీడియాతో ఇష్టాగోష్ఠిలో భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

2లో






## యుద్ధ సన్నద్ధతకు అఖిలపక్షం..
# కాల్పుల విరమణ ఏకపక్షమా?

- దేశ ప్రజల ఆవేశంపై నీళ్లు చల్లారు
- 140 కోట్లమంది ఆత్మగౌరవాన్ని ట్రంప్‌నకు తాకట్టుపెట్టిన ప్రధాని మోదీ
- యుద్ధవ్యూహం తెలియకపోతే ఇందిరమ్మకు దండంపెట్టి బయలుదేరాల్సింది
- రాహుల్‌గాంధీ ప్రధానిగా ఉండుంటే పాక్ ఆక్రమిత కశ్మీర్ భారత్‌లో విలీనమయ్యేది
- 'జైహింద్' సభలో ప్రధాని మోదీ, భాజపాపై నిప్పులు చెరిగిన సీఎం రేవంత్‌రెడ్డి

**మే 29, సమయం న్యూస్, హైదరాబాద్:** ''పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు అమాయకుల ప్రాణాలు తీసినప్పుడు యుద్ధ సన్నద్ధత కోసం అఖిలపక్షాన్ని పిలిచారు. నాలుగురోజులు యుద్ధం చేశాక.. ప్రధాని మోదీ ఏకపక్షంగా కాల్పుల విరమణను ప్రకటించారు. వీరజవాన్లు, దేశప్రజలు పాకిస్థాన్‌ను అంతం చేయాలన్న కసితో రగిలిపోతుండగా.. వారి ఆవేశంపై నీళ్లు చల్లారు..

తరువాయి 2లో

# వైకుంఠపాళి మనకొద్దు...



- ఒకసారి ఎక్కడం, మళ్లీ పడడం, మళ్లీ ఎక్కడం, మళ్లీ పడడం.. ఇలా అయితే అభివృద్ధి సాధ్యం కాదు
- 2019లో ఓడిపోవడం వల్ల ఎన్నో పనులు ఆగిపోయాయి.. మళ్లీ ఆ పరిస్థితి రావొద్దు
- జూన్ 12లోగా రాయలసీమ స్టీల్స్ పనులు ప్రారంభం
- గాలేరు-నగరిని కడపకు తెచ్చేందుకు రూ.1,000 కోట్లు
- కడప భారీ బహిరంగసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**మే 29, సమయం న్యూస్, కడప:** అభివృద్ధి వైకుంఠపాళి కాకూడదని, మంచి పాలన కొనసాగాలని, ఒకసారి ఎక్కడం, మళ్లీ కింద పడటం, మళ్లీ ఎక్కడం, మళ్లీ కింద పడడం వంటి ఆట ఆంధ్రప్రదేశ్‌కు వద్దని తెదేపా జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు సూచించారు. 2019లో తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వస్తే అభివృద్ధి కొనసాగేదని, అనుకున్న పనులన్నీ అయ్యేవని అన్నారు. ఆర్థిక ఉగ్రవాదులు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తానని హెచ్చరించారు. రాయలసీమను రాష్ట్రానికి మణిహారంగా మార్చేందుకు రాయలసీమ మిషన్ అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. దేవుని కడపలో తెదేపా మహానాడు ముగింపు సందర్భంగా నిర్వహించిన భారీ బహిరంగసభలో గురువారం ఆయన మాట్లాడారు. తామేం చేసేదీ స్పష్టంగా వివరించారు. 'ఏ పాలకుడు మంచి చేస్తాడో, ఏ పార్టీ మంచి చేస్తుందో ప్రజలు ఆలోచించాలి. 2019లో రాష్ట్రంలో తెదేపా అధికారంలోకి రాకపోవడంతో ఎంత

తరువాయి 2లో

# యుద్ధ సన్నద్ధతకు అఖిలపక్షం.. కాల్పుల విరమణ ఏకపక్షమా?

(మొదటిపేజీ తరువాయి)

ఆత్మగౌరవాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు తాకట్టుపెట్టారు. మా వల్లే యుద్ధం ఆగిందని ట్రంప్ బహిరంగంగా ప్రకటించినా ఇప్పటివరకూ ఆ వ్యాఖ్యల్ని ఖండించలేదు' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ప్రధాని మోదీ, భాజపా నేతలపై నిప్పులు చెరిగారు. 'పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేయాలని, పాకిస్థాన్‌ను ప్రపంచపటం నుంచి తీసెయ్యండంటూ మోదీకి మద్దతు ఇచ్చాం. కాల్పుల విరమణపై విమర్శలు వస్తుండటంతో తిరంగా ర్యాలీ పేరుతో భాజపా నాయకులు తిరుగుతున్నారు. కాంగ్రెస్‌ను, రాహుల్‌గాంధీని విమర్శిస్తున్నారు. పహల్గాంలో 26 మందిని, యుద్ధంలో 13 మంది జవాన్లను ఉగ్రవాదులు చంపేస్తే భాజపా నాయకులు, పార్టీ కార్యకర్తలు ఏం చేస్తున్నారు'' అని సీఎం నిలదీశారు. త్రివిధ దళాలకు మద్దతుగా ఏఐసీసీ ఆదేశాల మేరకు హైదరాబాద్‌లోని బాచుపల్లి పరిధి కేజీఆర్ కన్వెన్షన్‌లో పీసీసీ నిర్వహించిన 'జైహింద్' ర్యాలీ, సభకు ఆయన గురువారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యుద్ధవిరమణను ఏకపక్షంగా ప్రకటించిన ప్రధాని మోదీ తాను, తన ప్రభుత్వం విజయం సాధించామంటూ దేశవ్యాప్తంగా తిరంగా ర్యాలీలు నిర్వహిస్తున్నారంటూ విమర్శించారు. దేశ సమగ్రత కోసం తమ నాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జునఖర్గేలు రాజకీయాలకు అతీతంగా మద్దతు ప్రకటిస్తే.. మోదీ వారిపై రాజకీయ విమర్శలు చేస్తున్నారన్నారు. ఈ సమయంలో రాహుల్ ప్రధానిగా ఉంటే.. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేసేవారని, చైనాను నియంత్రించేవారని పేర్కొన్నారు. ఎప్పుడు ఎన్నికలొచ్చినా రాహుల్‌గాంధీని ప్రధానిగా గెలిపించేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని రేవంత్ పిలుపునిచ్చారు.

*** గుండెల్లో ధైర్యం.. నిటారైన వెన్నెముక ఉండాలి**

''దేశ సమగ్రతను దెబ్బతీసేందుకు పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు పహల్గాంలో 26 మంది అమాయకులను కాల్చిచంపారు. నాలుగురోజులు యుద్ధం చేశాక ప్రధాని మోదీ కాల్పుల విరమణ అన్నారు. ఈ ప్రకటన వెనుక ఎవరున్నారో? ఎవరినెవరు లొంగదీసుకున్నారో తెలియదు.. పాకిస్థాన్ జరిపిన కాల్పుల్లో రఫేల్ యుద్ధ విమానాలు ఎన్ని నేలకూలాయో చెప్పండి.. పీఓకేను గుంజుకోవద్దని మీకు ఎవరైనా చెప్పారా? పాకిస్థాన్‌ను హెచ్చరించే ధైర్యం లేదు.. బలోచిస్థాన్‌ను పాక్ నుంచి విడగొట్టే శక్తి లేదు. యుద్ధం కొనసాగించాలంటే గుండెల్లో ధైర్యం, నిటారైన వెన్నెముక ఉండాలి.. యుద్ధనీతి తెలుసుండాలి.. అది మీకు(మోదీ) తెలియకపోతే ఇందిరమ్మను తలుచుకుని.. దండం పెట్టుకొని యుద్ధాన్ని కొనసాగించండి. 1971లో పాక్‌కు వ్యతిరేకంగా యుద్ధం చేస్తే మీకు నష్టం జరుగుతుందని ఇందిరను అమెరికా అధ్యక్షుడు హెచ్చరిస్తే.. మా విషయంలో జోక్యం చేసుకోవద్దంటూ ఆమె అమెరికా గడ్డపైనే ప్రకటించారు. అంతకుముందు 1967లో చైనా భారత భూభాగాన్ని ఆక్రమించుకునేందుకు వస్తే.. పొలిమేరలు దాటేంతవరకూ తరిమి కొట్టారు. కొన్నేళ్ల క్రితం చైనా 4వేల చదరపు మీటర్ల భూభాగాన్ని ఆక్రమించుకోవడంతో పాటు తెలంగాణ బిడ్డ కర్నల్ సంతోష్‌ను కాల్చి చంపితే ఇప్పటికీ ప్రతీకారం తీర్చుకోలేదు. కాంగ్రెస్ పార్టీ దేశానికి ఏమిచ్చిందని భాజపా నాయకులు ప్రశ్నిస్తున్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్. దేశ ప్రజల సంక్షేమం కోసం నెహ్రూ కుటుంబం వందల కోట్ల రూపాయల ఆస్తులను తృణప్రాయంగా వదులుకుంది. దేశప్రజల మనోభావాలు తెలుసుకునేందుకు కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ 150 రోజులు రాహుల్ గాంధీ పాదయాత్ర నిర్వహించారు. సొంత ఇల్లు కూడా లేని నాయకుడు ఆయన. పహల్గాంలో ఉగ్రదాడి జరిగి నెలరోజులైనా బాధిత కుటుంబాలను కలుసుకునేందుకు మోదీ ఎందుకు వెళ్లలేదు? సైనికుల కుటుంబాలకు అండగా ఉండేందుకు రాహుల్ గాంధీ అక్కడ పర్యటించారు. మోదీ వల్ల దేశ గౌరవ ప్రతిష్ఠలు ఏమాత్రం పెరగవు'' అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# భారాసను.. భాజపాకు అప్పగించే కుట్ర

హైదరాబాద్: ''తెలంగాణ వనరులను దోచుకునే ప్రయత్నం చేస్తున్న భాజపాను కట్టడి చేయకుండా.. గంపగుత్తగా భారాసను ఆ పార్టీకి అప్పగించే ప్రయత్నం జరుగుతోందని నా భావన. నేను జైలులో ఉన్నప్పుడు ఇదే ప్రతిపాదనను నా వద్దకు తీసుకొచ్చారు. ఎట్టిపరిస్థితుల్లోనూ భారాసనే తెలంగాణకు శ్రీరామరక్ష అని చెప్పా. విలీనం చేయొద్దని ఆనాడు బలంగా కేసీఆర్‌ను కోరా. ఆరు నెలలు కాదు.. ఏడాదైనా జైలులో ఉంటా.. దయచేసి తొందరపాటు నిర్ణయం తీసుకోవద్దని ఆనాడు జైలు నుంచి వాదన వినిపించా. మరి ఇప్పుడెందుకు అంత బలహీనత? భారాసలో భాజపాకు కూడా కోవర్టులున్నట్లేనా? భాజపా నాయకులు హాస్పిటల్స్ ప్రారంభిస్తే పోయింది ఎవరు? ఈ అంశాలన్నీ మాట్లాడించాలా మరి?'' అని భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. 'నేను అడిగేది ఒక్కటే.. పార్టీ బలోపేతం కోసం రాసిన లేఖను లీక్ చేసింది ఎవరు? నా దగ్గరకు కేసీఆర్ దూతలుగా వచ్చినవారు చెప్పనటువంటి అంశాలు చెప్పినట్టుగా రాయించింది ఎవరు?' అని నిలదీశారు. 'నేను కేసీఆర్ లాగా చాలా తిక్కదాన్ని. పదవులు, పైసలు అవసరం లేదు. ఆత్మగౌరవం, ఆత్మాభిమానం కోరుకుంటా. వెన్నుపోటు రాజకీయాలు చేయను'' అని తెలిపారు. బంజారాహిల్స్‌లోని తన నివాసంలో కవిత గురువారం మీడియాతో పలు అంశాలపై ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. పరోక్షంగా భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకొని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

*** కేసీఆర్‌కు నోటీసులిస్తే కార్యాచరణ ఏదీ..?**

''ప్రాణాలొడ్డి తెలంగాణను సాధించి, అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిన కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులిస్తే.. భారాస ఏం కార్యాచరణ తీసుకుంది? రాష్ట్రస్థాయిలో నిరసన తెలపొద్దా? కేవలం 'ఎక్స్'లో సందేశాలు పెట్టి చేతులు దులుపుకొంటే బాగుంటుందా? క్షేత్రస్థాయిలో ఉద్యమాలు ఎందుకు చేయలేకపోతున్నాం? అదే మరో నాయకుడికి నోటీసులొస్తే విపరీతంగా స్పందించారు. నేను పార్టీ వ్యతిరేక కార్యాచరణ చేస్తున్నట్లు కొంతమంది పెయిడ్ సోషల్ మీడియా కార్యకర్తలతో ఇంటి ఆడబిడ్డ మీద ఎటుపడితే అటు మాట్లాడిస్తే అది మర్యాదనా? భారాస రజతోత్సవ సంబురాలు అమెరికాలో ఎందుకు? ఇక్కడ ఎందుకు చేయడం లేదు?

**ఆ రోజే రాజీనామా చేస్తానన్నా..**

దిల్లీ లిక్కర్ పాలసీ వ్యవహారంలో నా మీద ఆరోపణలు వచ్చిన రోజే.. కేసీఆర్ వద్దకు వెళ్లి.. ఎమ్మెల్సీ పదవికి, పార్టీకి రాజీనామా చేస్తానని చెప్పా. 'నన్ను ఎదుర్కొనే దమ్ము లేక.. నీ మీద కుట్రపూరితంగా కేసు పెడుతున్నారు.. రాజీనామా చేయాల్సిన అవసరం లేదు' అని కేసీఆర్ వారించారు. నన్ను జైలుకు తీసుకెళ్లే సందర్భంలోనూ.. రాజీనామా చేయమంటారా? అని మరోసారి అడిగినా అవసరం లేదన్నారు. పార్టీలో కొందరు కుట్రపూరితంగా ఎంపీగా ఓడిస్తే.. మళ్లీ నాకు నిజామాబాద్ పార్లమెంటు ఇన్‌ఛార్జిగా ఇవ్వాలని కేసీఆర్‌ను కోరా. అప్పుడు ఆయన స్పందిస్తూ.. 'ఎమ్మెల్యేలు నీకు పనిచేయలేదని నాకు లేట్‌గా తెలిసింది.. కాబట్టి నీకు అదే జిల్లాలో ప్రొటోకాల్ ఉంటే.. సరిగ్గా పనిచేయగలుగుతావు' అని చెప్పి.. పాలసీ నిర్ణయం తీసుకొని ఎమ్మెల్సీ ఇచ్చారు తప్ప.. నేను ఏనాడూ పదవుల కోసం పనిచేయలేదు.

**ఆడబిడ్డపై ప్రతాపమా?**

తెలంగాణ ఉద్యమ సమయంలో నేను కడుపులో బిడ్డను పెట్టుకొని.. సైనికురాలిలాగా పనిచేశా. వ్యక్తిగతంగా అనేక కార్యక్రమాలు చేశా. కానీ, ఇప్పుడు నన్ను రకరకాల మాటలంటున్న నాయకులు.. కేసీఆర్ నీడలో పనిచేశారే తప్ప.. వ్యక్తిగతంగా వారు చేసిన కార్యక్రమం ఏముంది? నాపై మీ పెయిడ్ ఆర్టిస్టులతో ప్రతాపం చూపిస్తే.. నేను అసలే మంచిదాన్ని కాదు. మాట్లాడడం మొదలుపెడితే బాగుండదు. ఏమన్నా అంటే నువ్వు లేఖ ఎందుకు రాశావ్? అంటున్నారు. కేసీఆర్‌కు వందల లేఖలు రాశా. మా నాన్నకు నేను రాసుకుంటా.. మీకేం నొప్పి? సాధారణంగా లేఖను చదివిన తర్వాత కేసీఆర్ చించుతారు. కానీ, ఈ సారి నా కర్మ బాగోలేదో.. ఇంకెవరి కర్మ బాగోలేదో కానీ.. ఆయన చించకుండా అలా పెట్టారు. నేను పార్టీ అధ్యక్షుడికి రాయలేదు. మా నాన్నకే రాశా. లేఖలో ఏమైనా ఒక్క అంశమైనా తప్పుందా? దేశం వెలుపల మీడియా సెల్‌లు పెట్టుకొని.. అక్కడ్నించి దొంగదెబ్బ తీస్తామనే తెలివితేటలను బయటి వాళ్ల మీద ప్రయోగించండి.

*** కేసీఆర్‌ను మోసేంత పెద్దోళ్లు అయ్యారా?**

కాంగ్రెస్ నాయకులతో కొందరు.. భాజపా నేతలతో కొందరు కలిసి ఉంటున్నారు. నాకు నీతులు చెప్పిన నాయకులు పెంచి పోషించిన పెట్టుబడిదారులు.. పార్టీకి పార్లమెంటు సభ్యులు అవసరమైనప్పుడు ఎక్కడికి పోయారు? నాయకుడిని కూడా మేమే మోస్తున్నామని కార్టూన్లు వేయించుకొని ప్రచారం చేసుకుంటారా? కేసీఆర్‌ను మోసేంత పెద్దోళ్లు అయిపోయారా? నాపై గత కొంతకాలంగా దుష్ప్రచారం చేస్తున్నా.. పార్టీ స్పందించలేదు. అదే మరో సీనియర్ నేతపై ఇలాంటి ప్రచారమే జరిగితే స్పందించారు. నాపై జరుగుతున్న దుష్ప్రచారంపై పార్టీ స్పందిస్తుందని ఆశిస్తున్నా. ఏదైనా విషయముంటే.. నేరుగా మాట్లాడాలి. మీడియాలోనే మాట్లాడుతామంటే.. నేను కూడా మీడియాలోనే మాట్లాడతా. నన్ను పార్టీ నుంచి బయటకు ఎవరు పంపుతారు? అంత సీన్ లేదు'' అని కవిత వ్యాఖ్యానించారు.

# వైకుంఠపాళి మనకొద్దు

(మొదటిపేజీ తరువాయి)

నష్టపోయామో గుర్తుపెట్టుకోవాలి. నాడు గెలిస్తే అనుకున్న పనులన్నీ పూర్తయ్యేవి. ఓడిపోవడం వల్ల రాష్ట్రం దెబ్బతింది. మంచి పాలన కొనసాగాలి. రాష్ట్రాన్ని వైకుంఠపాళి చేస్తారా? సహకరిస్తారా అని ప్రజలను అడుగుతున్నా. 2004 వరకు హైదరాబాద్‌లో చేసిన అభివృద్ధి వల్ల ఆర్థికవ్యవస్థలో దేశంలోనే తెలంగాణ మొదటిస్థానంలో నిలిచింది. మంచి పాలన చేసుకుంటూ పోతే అద్భుతాలకు వీలవుతుంది' అని అన్నారు. 'పాకిస్థాన్ అండతో ఉగ్రవాదులు మన దేశానికి వచ్చి పర్యాటకులను పొట్టన పెట్టుకున్నారు. ప్రధాని మోదీ ఆపరేషన్ సిందూర్ చేపట్టి వారిని అంతం చేయించారు. ప్రజలకు ఒక నమ్మకం వచ్చింది. ఆర్థిక ఉగ్రవాదుల వల్లా అంతే నష్టం. రాష్ట్రంలో కొందరు ఆర్థిక ఉగ్రవాదులు రాజకీయం ముసుగులో భూమి, ఇసుక, గనులు దోచేశారు. అడవులను ఆక్రమించి ఎస్టేట్లు నిర్మించుకున్నారు. కొండలు మింగేశారు. చెరువుల్ని చెరబట్టారు. అలాంటి ఆర్థిక ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తాం. జె బ్రాండ్‌తో నకిలీ మద్యం వ్యాపారం చేశారు. ఆ మద్యం తాగినవారికి గుండె, కిడ్నీలు, లివర్ పాడైపోయాయి. డ్రగ్స్, గంజాయి రావడంతో యువత నిర్వీర్యమైపోయింది. ఇప్పుడు ఉన్నది సీబీఎన్, ఎన్డీయే ప్రభుత్వం. ఎవరైన గంజాయి, డ్రగ్స్ అమ్మితే అదే చివరిరోజు. ఆడబిడ్డల జోలికి వస్తే అవే అంతిమ ఘడియలు' అని సీఎం హెచ్చరించారు.

ఒక మెసేజితో మీ పనులు పూర్తి

వాట్సప్ పాలనలో ఇప్పటికే 380 సేవలు తెచ్చాం. జూన్ 12 నాటికి 500 సేవలు వస్తాయి. దిల్లీలో మన పరపతి పెరగడంతో పోలవరం ప్రాజెక్టుకు రూ.12,150 కోట్లు, విశాఖ స్టీల్‌ప్లాంటుకు రూ.11,400 కోట్లు వచ్చాయి. అమరావతికి రూ.15వేల కోట్లు ఇస్తున్నారు. రైల్వేజోన్ ఏర్పాటైంది. రూ.7.50 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. భూతాన్ని భూస్థాపితం చేస్తామని హామీ ఇస్తేనే పెట్టుబడిదారులు వచ్చారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుచేస్తున్నాం. విశాఖకు పలు ఐటీ, ఇతర సంస్థలు వస్తున్నాయి. యువతను పైకి తెచ్చే బాధ్యత నాదే' అని చంద్రబాబు తెలిపారు.

**రాష్ట్రానికి రాయలసీమ మణిహారం**

'రాయలసీమ అభివృద్ధికి స్పష్టమైన బ్లూ ప్రింట్ ఉంది. ఆ మిషన్‌తో సీమను రాష్ట్రానికి మణిహారంగా మారుస్తా. తిరుపతిలో ఐఐటీ, ఐసర్, ఇండియన్ కలినరీ ఇన్‌స్టిట్యూట్, సంస్కృత యూనివర్సిటీ ఏర్పాటవుతున్నాయి. కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ, ఐఐఐటీ వస్తున్నాయి. అనంతపురంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటవుతున్నాయి. కర్నూలుకు హైకోర్టు బెంచ్ తప్పకుండా వస్తుంది. ఓబుళాపురం గనుల పేరుతో వాళ్లు విదేశాలకు దొంగతనంగా ఇనుప ఖనిజం తరలించారే గానీ కడపకు స్టీల్‌ఫ్యాక్టరీ రాలేదు. జూన్ 12లోపు కడపలో రాయలసీమ స్టీల్‌ప్లాంటు పనులు ప్రారంభమవుతాయి. 3,500 మందికి ఉద్యోగాలు వస్తాయి. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులు రెండింటికీ రూ.5,000 కోట్లతో టెండర్లు పిలిచాం' అని చంద్రబాబు చెప్పారు.



# ముష్కరులను ఎగదోస్తే ఉగ్ర నరసింహావతారమే

(మొదటిపేజీ తరువాయి)

సభలో ఆయన ప్రసంగించారు. శత్రువును మోకాళ్లపై కూర్చోబెట్టిన 'ఆపరేషన్ సిందూర్' ఇంకా ముగియలేదని బెంగాల్ గడ్డ మీద నిలబడి, 140 కోట్ల మంది భారతీయుల తరపున ప్రకటిస్తున్నానని ప్రధాని మోదీ తెలిపారు. పహల్గాం ఉగ్రదాడిపై బెంగాల్‌లో కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తమైందని, 'సిందూర్ ఖేలా' శక్తి ఏమిటో ఈ రాష్ట్ర మహిళలకు బాగా తెలుసని పేర్కొన్నారు. దుర్గామాత పూజలో భాగంగా పశ్చిమబెంగాల్ మహిళలు సంప్రదాయబద్ధంగా 'సిందూర్ ఖేలా' నిర్వహిస్తారు. 'పహల్గాంలో మన సోదరీమణుల నుదుటి సిందూరాన్ని చెరిపివేసే దుస్సాహసానికి ముష్కరులు పాల్పడ్డారు. వారికి సిందూరం శక్తి ఏంటో మన సైన్యం రుచి చూపించింది. మనం వారి భూభాగంలోకి ప్రవేశించి మూడుసార్లు దాడులు చేశామని పాకిస్థాన్ గుర్తుంచుకోవాల'ంటూ... మెరుపు దాడులు (2016), బాలాకోట్ వైమానిక దాడులు(2019), ఇప్పటి ఆపరేషన్ సిందూర్‌ను మోదీ పరోక్షంగా ప్రస్తావించారు. ఉగ్రవాదం, ప్రజల ప్రాణాలు తీయడంలో పాకిస్థాన్ ఆర్మీ బాగా ఆరితేరిందన్నారు.

**బెంగాల్‌లో 'నిర్మమ్' సర్కార్'**

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీని ఉద్దేశించి ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రం వరుస సంక్షోభాలతో సతమతమవుతోందన్నారు. వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా కొనసాగిన నిరసనల సమయంలో ముర్షిదాబాద్, మాల్దాలో చోటుచేసుకున్న ఘర్షణలు ఆమె ప్రభుత్వ క్రూరత్వం, ఉదాసీనతకు నిదర్శనమని ధ్వజమెత్తారు. ప్రస్తుతం రాష్ట్రంలో 'నిర్మమ్' (దయలేని) ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. 'రాష్ట్రంలో అధికార పార్టీ వ్యక్తులు కొందరి ఇళ్లను గుర్తించి తగులబెడుతుంటే పోలీసులు అడ్డుకోకుండా చూస్తూ ఉంటే.. అది ఎంతటి భయానక పరిస్థితో అర్థంచేసుకోండి. ప్రభుత్వాన్ని నడిపేది ఇలాగేనా? ఇక్కడి సర్కారుపై ప్రజలకు విశ్వాసం లేదు. దీనిని మార్చివేయాలని, సుపరిపాలన కావాలని కోరుకుంటున్నారు' అని మోదీ పేర్కొన్నారు.

**ఇదే సరైన సమాధానం**

భారత్‌లో ఉగ్రవాదాన్ని వ్యాప్తిచేసే వారికి సరైన సమాధానం ఆపరేషన్ సిందూర్ అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఉగ్రవాదంపై పోరాడేందుకు దేశం మొత్తం ఏకమైందన్నారు. సిక్కిం రాష్ట్ర హోదా పొంది 50 ఏళ్లు పూర్తైన సందర్భంగా గ్యాంగ్‌టక్‌లోని పల్జోర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన వారిని ఉద్దేశించి వర్చువల్ విధానంలో ఆయన ప్రసంగించారు. ప్రతికూల వాతావరణం వల్ల గ్యాంగ్‌టక్‌కు రాలేకపోయినట్లు తెలిపారు.

# భక్తుల లెక్క.. ఇక పక్కా!

తిరుమల : వేసవి సెలవుల్లో తిరుమలకు పెద్దఎత్తున భక్తులు వస్తున్నారు. వారాంతంలో 90 వేలకు పైగా, మిగిలిన రోజుల్లో 70 వేల నుంచి 80 వేల మంది శ్రీవారిని దర్శించుకుంటున్నారు. గతంలో సరైన గణన లేకుండానే కంపార్ట్‌మెంట్‌కు ఇంతమంది అని ఉజ్జాయింపుగా లెక్కించేవారు. అదే సమయంలో బయట లైన్‌లో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు అందించేవారు కాదు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సూచనల మేరకు తితిదే అదనపు ఈఓ వెంకయ్య చౌదరి క్యూ లైన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌పై దృష్టి సారించారు. దర్శనానికి వచ్చే ప్రతి ఒక్కరినీ లెక్కేసి, క్యూలో ఎంతమంది ఉన్నారో తెలుసుకొని భక్తులకు సులభ దర్శనం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నారు. క్యూలైన్‌లో ఎక్కడ భక్తులు ఎక్కువగా ఉన్నారు, ఎక్కడ ఖాళీ ఉంది అనే వివరాలను తెలుసుకుంటున్నారు. రద్దీ ప్రాంతం నుంచి ఖాళీ ఉన్నచోటుకు భక్తులను పంపి తోపులాట చోటుచేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నారు. కంపార్ట్‌మెంట్లలోకి నిర్ణీత సంఖ్యలో మాత్రమే అనుమతిస్తున్నారు.

# కేరళలో కుండపోత వానలతో విధ్వంసం

తిరువనంతపురం: రుతుపవనాల కారణంగా కురుస్తున్న భారీ వర్షాలతో కేరళ అతలాకుతలం అవుతోంది. ఈ క్రమంలో భారత వాతావరణ శాఖ గురువారం రాష్ట్రంలోని పథనంథిట్ట, కొట్టాయం, ఎర్నాకుళం, ఇడుక్కి, కోజికోడ్, వయనాడ్, కన్నూర్, కాసరగోడ్ జిల్లాలకు.. రెడ్, మిగిలిన జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్రమైన అల్పపీడనం కారణంగా రాబోయే కొద్ది రోజుల్లో రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలో భారీ వర్షాలు, గాలులతో అనేక ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. దీంతో కరెంటు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా నేలకూలిన చెట్లు అనేక ఇళ్లను దెబ్బతీశాయి. అనేక ప్రాంతాల్లో పంటలు నాశనమయ్యాయి. వయనాడ్ జిల్లాలో సహా రాష్ట్రంలోని పలు ప్రాంతాల ప్రజలు సహాయ శిబిరాలకు చేరుకున్నారు. రెడ్ అలర్ట్ అంటే 24 గంటల్లో 20 సెం.మీ. కంటే భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంటుంది. ఆరెంజ్ అలర్ట్‌లో 11 సెం.మీ. నుంచి 20 సెం.మీ.ల భారీ వర్షం పడొచ్చు. ఎల్లో అంటే 6 సెం.మీ. నుంచి 11 సెం.మీ. మధ్య భారీ వర్షం.

# వస్తుందో.. లేదో వీసా!

(మొదటిపేజీ తరువాయి)

అమెరికాలో వచ్చే ఆగస్టు/సెప్టెంబరులలో తరగతులు మొదలయ్యే ఫాల్ సీజన్‌కే 90 శాతం మంది భారతీయ విద్యార్థులు వెళ్తుంటారు. అందుకు ఫిబ్రవరి, మార్చి నుంచే ఆ దేశ వర్సిటీల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకుంటారు. సీటు ఇస్తామని ఐ20 పత్రాన్ని వర్సిటీ పంపిన తర్వాత విద్యార్థులు ఎఫ్1 వీసా కోసం ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకుంటారు. 'ఓపెన్ డోర్' నివేదిక ప్రకారం 202324లో అమెరికాలోని అంతర్జాతీయ విద్యార్థుల్లో భారత్‌దే ప్రథమ స్థానం. ఏటా మన దేశం నుంచి వెళ్లే వారిలోనూ 40 వేల నుంచి 50 వేల మంది తెలుగు రాష్ట్రాల వారే ఉండేవారు. అక్రమ వలసదారులను పట్టుకొని వారి సొంత దేశాలకు పంపాలన్న లక్ష్యంతో గత జనవరి/ఫిబ్రవరి నుంచి అమెరికా దాడులు చేయడంతో పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేస్తున్న భారతీయ విద్యార్థులు వాటిని మానుకున్నారు. అక్కడ ఉద్యోగాలు బాగా తగ్గాయని అంచనాకు వచ్చి.. ఏటా వెళ్లేవారిలో 50 శాతం అమెరికా చదువును వాయిదా వేసుకున్నారు. మిగిలిన సగం మంది మాత్రం ఎలాగోలా అక్కడికి వెళ్లేందుకే మొగ్గు చూపారు. ఈ క్రమంలో ఐ20 పత్రాన్ని పొందిన విద్యార్థులు మే మొదటి వారం నుంచి వీసా తేదీని బుక్ చేసుకుంటున్నారు. మొత్తానికి ఇప్పటికే వెళ్లే వారిలో దాదాపు సగం మంది వీసా స్లాట్లను బుక్ చేసుకున్నారని నిపుణుల అంచనా. అంటే వారికి సమస్య లేదని చెబుతున్నారు. కాకపోతే వీసా తిరస్కరిస్తారేమో అన్న ఆందోళన వారిలోనూ ఉంది. అయితే, గత ఏడాదితో పోల్చుకుంటే ఈ సారి వీసా తిరస్కరణ చాలా తగ్గిందని కన్సల్టెన్సీల నిర్వాహకులు చెబుతున్నారు. 'మా కన్సల్టెన్సీ నుంచి 14 మంది వీసా కోసం వెళ్లారు. వారిలో ఒకరిది మాత్రమే తిరస్కరించారు' అని వరల్డ్ వైడ్ ఎడ్యుకేషన్ అండ్ కెరీర్స్ ఎండీ ఉడుముల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. నిబంధనల ప్రకారం తరగతుల ప్రారంభ తేదీకి నెల రోజుల ముందు అమెరికాకు వెళ్లొచ్చని.. ఈ సారి వీసాల జారీ ఆలస్యమైతే ఆ సమయం తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలు సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

**: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

కుత్బుల్లాపూర్ మే29 సమయం న్యూస్: ఈరోజు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే గారి నివాస కార్యాలయం వద్ద భాగ్యలక్ష్మి కాలనీ కి చెందిన కె.కిరణ్ కుమార్ తండ్రి కె.కేదారి(41) ఆరోగ్య పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ గారు వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారుడు కె.కిరణ్ కుమార్ కు 2.00 లక్షల రూపాయలను మంజూరు చేయించి లబ్ధిదారుడికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూసేవారు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు విజయ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## తిరంగా ర్యాలీ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములే ఇదే మా ఆహ్వానం కరపత్రం విడుదల

బోధన్ పట్టణం, మే 29, సమయం న్యూస్ : "మనం సైతం దేశం కోసం" అనే నినాదంతో, "సిటిజెన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ - బోధన్" ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ ని నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని, మీడియా సమావేశాన్ని గురువారం రోజున బోధన్ పట్టణంలోని ఎంపీఆర్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. కాశ్మీర్ లోని పహల్గాం లో జరిగిన ఉగ్రదాడికి బదులుగా భారత ప్రభుత్వం, భారత సైన్యంలోని త్రివిధ దళాలతో "ఆపరేషన్ సిందూర్ విజయవంతం"గా నిర్వహించినందుకు సైనికుల పరాక్రమాన్ని గర్వంగా గుర్తిస్తూ, బోధన్ నియోజకవర్గం తరపున బోధన్ పట్టణంలో తిరంగా ర్యాలీని జూన్ 1 ఆదివారం సాయంత్రం 4:00 గంటలకు ప్రారంభించనున్నారు. ఈ ర్యాలీ పెద్ద హనుమాన్ మందిరం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించబడుతుంది. భారతీయుడిగా మన బాధ్యతను, ఐకమత్యాన్ని చాటిచెప్పే ఈ కార్యక్రమంలో కులాలు, మతాలు, రాజకీయ పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఈ ర్యాలీ ద్వారా భారత సైనికుల మనోధైర్యానికి మద్దతు తెలిపి, దేశభక్తిని వ్యక్తపరచాలని నిర్వాహకులు కోరుతున్నారు. బీజేపీ పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్, మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్, పట్టణ మండలాల ప్రధాన కార్యదర్శులు రాజులదేవి పవన్ కుమార్, లక్ష్మా రెడ్డి ఉపాధ్యక్షులు యోగిరాజ్ వైద్య, జోర్రిగల రవీందర్ బీజేవైఎం అధ్యక్షులు అనుగంటి గౌతమ్ గౌడ్, కందికట్ల వాసు, బివిఎస్ అధ్యక్షులు కస్ప లింగం, బీజేపీ నాయకులు బాబు రావు, సాయి తదితరులు పాల్గొన్నారు.





## బోధన్ పట్టణంలో AMRUT 2.0 పథకం కింద నీటి ట్యాంకుల నిర్మాణానికి స్థల పరిశీలన

బోధన్ పట్టణం, మే 29 సమయం న్యూస్ : బోధన్ పట్టణ అభివృద్ధి పనుల్లో భాగంగా, AMRUT 2.0 (అటల్ మిషన్ ఫర్ రిజువినేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్ఫర్మేషన్) పథకం కింద నీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచే కృషి కొనసాగుతోంది. ఈ క్రమంలో, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, బోధన్ మండల తహశీల్దార్ విట్టల్, మునిసిపాలిటీ డిప్యూటీ ఇంజనీర్ తో కలిసి గురువారం రోజున ప్రతిపాదిత స్థలాలను పరిశీలించారు. ఈ తనిఖీలో ప్రధానంగా రెండు ప్రదేశాలను పరిశీలించారు:

1. ఫ్రెస్ కాలనీ - ఇక్కడ 700 కిలోలీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ నీటి ట్యాంక్ నిర్మించేందుకు స్థలం ఎంచుకున్నారు.

2. అలియాబాగ్ బిటి నగర్ - ఇక్కడ 600 కిలోలీటర్ల సామర్థ్యం గల నీటి ట్యాంక్ స్థలాన్ని పరిశీలించారు.

ఈ ట్యాంకుల నిర్మాణం పూర్తయిన తర్వాత బోధన్ పట్టణంలో తాగునీటి సరఫరా మరింత మెరుగవుతుంది. ప్రజలకు శుభ్రమైన నీరు అందుబాటులోకి వస్తుందనీ అధికారులు విశ్వసిస్తున్నారు.

## కులం పేరుతో ... దూషించిన వారిపై కేసు నమోదు చేసిన చర్యలేవి

**: దళిత సంఘాల నాయకులు**

*** వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని దళిత సంఘాల నాయకుల డిమాండ్**

నర్సాపూర్, మే 29 (సమయం న్యూస్): నర్సాపూర్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన నువ్వుల శైలజ గ్రామంలోని గ్రామ సమైఖ్య వివోగా విధులు నిర్వహిస్తున్నారు. గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఈ నెల 15న అదే గ్రామానికి చెందిన కమ్మరి వంశీ, కమ్మరి వివేక చారి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి మా వడ్లు తూకం వేయాలని నిర్వాహకురాలు శైలజను డిమాండ్ చేయగ మీ సీరియల్ రాలేదని, వచ్చిన తర్వాత కాంట పెడతామని చెప్పడంతో శైలజ, శైలజ భర్త మహేష్ పై దాడి చేసి వారిని కులం పేరుతో దూషించడమే కాకుండా, తీవ్ర



పదజాలాలతో వారిని దూషించినట్లు దళిత సంఘాల నాయకులు విలేకరుల సమావేశంలో తెలిపారు. అదే రోజున నర్సాపూర్ పోలీస్ స్టేషన్లో బాధితులు దాడి చేసిన వారిపై ఫిర్యాదు చేశారన్నారు. మే 19న తూప్రాన్ డిఎస్పి విచారణ చేపట్టగా నిందితులపై నర్సాపూర్ పోలీస్ స్టేషన్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారన్నారు. కానీ నాటి నుంచి నేటివరకు వారిని అరెస్టు చేయకపోవడంతో దళిత సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. మెదక్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు కల్లూరు సంజీవ, మాల మహానాడు సమయుక్త కార్యదర్శి ఊరట్ల శివ, వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వీరికి పోలీస్ స్టేషన్లో బెల్ ఇవ్వకుండా జైలుకు పంపాలని డిమాండ్ చేస్తున్నారు. కార్యక్రమంలో మాల మానాడు జిల్లా ఉపాధ్యక్షులు తాళ్ల ఆనంద్ కుమార్, మాల మహానాడు సంయుక్త కార్యదర్శి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మన్నె బిక్షపతి, బంజారా బేరి నాయకులు కాట్రోత్ శంకర్, రమేష్ తదితరులు ఉన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ప్రతిష్టాపన మహోత్సవానికి ప్రజాప్రతినిధులకు ఆహ్వాన పత్రిక అందజేత.!!

శివంపేట మే 29 (సమయం న్యూస్) : శివంపేట మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన శ్రీ రేణుక ఎల్లమ్మ నూతన ఆలయ నిర్మాణ ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్య అతిథిగా బీసీ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ నాయకత్వంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి ని ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం జరిగింది. అలాగే కాసాల యాదన్న కొల్చారం మండల్ మాజీ వైస్ ఎంపీపీ సావిత్రి రెడ్డి ని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం .బుర్ర పోచ గౌడ్ ,బొందిలా శ్రీనివాస్ గౌడ్ ,బుర్ర మహేష్ గౌడ్,బుర్ర తిరుపతి గౌడ్, బుర్ర రమేష్ గౌడ్ ,బుర్ర ఆంజనేయులు గౌడ్ బుర్ర సత్యం గౌడ్ కర్రె రమేష్ గౌడ్ ,బాసంపల్లి శ్రీధర్ గౌడ్ , నరేష్ గౌడ్ ,బి జి ఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





## నల్లవల్లి లో కొనసాగుతున్న దీక్షలు

గుమ్మడిదల ,మే 29, సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని నల్లవల్లి ప్యారా నగర్ గ్రామాలలో డంప్ యార్డుకు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. గురువారం 114వ రోజు నల్లవల్లి గ్రామంలో వినూత్నంగా వృద్ధులు రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వృద్ధులు మాట్లాడుతూ ప్రతిపాదిత డంప్ యార్డ్ ను పూర్తిగారద్దు చేసే తమ సమస్యలు పరిష్కరించాలని వారు కోరుతున్నారు. యెల్ల నుంచి సాగు చేస్తున్న భూములు నాశనం అవుతాయని, పచ్చని అడవి తల్లి కాలుష్య కోరల్లో చిక్కుకుని నాశనం అవుతుందని వారు ఆరోపించారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి తక్షణం డంప్ యార్డ్ ను పూర్తిగా రద్దు చేయాలని కోరుకున్నారు.



మహబూబ్ నగర్‌లో బాసర రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ ట్రిపుల్ ఐటీ కొత్త క్యాంపస్‌ను ఏర్పాటు చేసిన నేపథ్యంలో.. జుబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి ధన్యవాదాలు తెలిపిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా శాసన సభ్యులు యన్నం శ్రీనివాస్ రెడ్డి,జి.మధుసూదన్ రెడ్డి,వాకిటి శ్రీహరి, జనంపల్లి అనిరుధ్ రెడ్డి, చిట్టెం పర్ణికా రెడ్డి, తూడి మేఘా రెడ్డి, వీర్లపల్లి శంకర్.

## శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**: కమీషనర్ ఆర్.వి.కర్ణన్**

హైదరాబాద్, మే 29:(సమయం న్యూస్) గ్రేటర్ లో శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించిన నేపథ్యంలో ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం శిథిలావస్థలో లో ఉన్న గృహాలు, సెల్లార్ నిర్మాణాలపై కమీషనర్ తన ఛాంబర్ నుండి జోనల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... వర్షాలు ముందుగానే కురుస్తాయని, వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్నగృహాల్లో నివసించే కుటుంబాలకు అవగాహన కల్పించి సురక్షిత ప్రాంతాలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. యజమానులకు మరమ్మతులకు అవకాశం ఇవ్వకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాలు సమీపిస్తున్న నేపథ్యంలో ముందస్తు ప్రమాదాలు జరగకుండా గుర్తించిన ఇళ్లలో అనుకోని సంఘటన జరిగిన పక్షంలో ఆ ఏరియా అధికారి పై చర్యలు తప్పవని హెచ్చరించారు. ముందస్తు గానే అవగాహన కల్పించి ఆ ఇంటి నుండి సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ఇంటి చుట్టూ ఉన్న వారిని కూడా అప్రమత్తంగా ఉండాలని, ఇంటికి దూరంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, అట్టి గృహాలను సీజ్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్, జోనల్ అధికారులకు ఆదేశించారు. ఇంటి యజమానులు కూడా పూర్తిగా సహకరించి తాత్కాలిక మరమ్మత్తులు కూడా ప్రయత్నించకుండా సురక్షిత ప్రాంతాలకు వెళ్లడం మంచిదని కమిషనర్ పేర్కొన్నారు. శిథిలావస్థలో ఉన్నగృహాలతో పాటు సెల్లార్ నిర్మాణాలు కూడా చేపట్టవద్దని తెలిపారు. ఈ వర్షాకాలంలో అందరి రక్షణ బాధ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలి, ఎవ్వరికి ఎటువంటి ప్రమాదం సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమని కమీషనర్ ఆదేశించారు. ఇప్పటి వరకు గ్రేటర్ లో 428 శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించడం జరిగిందని, అందులో 131 గృహాలకు మరమ్మత్తులకు అవకాశం ఉందని మిగతా 297 నిర్మాణాలకు నోటీసులు జారీ చేయడం, నిర్మాణ భద్రత పై పరిశీలన చేయడం, యజమానులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. శిథిలావస్థలో నిర్మాణం స్థిరత్వాన్ని ధ్రువీకరించడం నోటిసు జారీ చేయడం, నిర్మాణాలు కూల్చివేతకు తదుపరి చర్యలు తీసుకోవడం భవనాన్ని ఖాళీ చేయమని కౌన్సిలింగ్ చేయడం మరమత్తు చేయడానికి వారికి మార్గథ్ చేయడం అంటే అవసరమైన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. అత్యంత ప్రమాదకరమైన స్థితిలో నిర్మాణాలు విషయంలో యజమాన్యాలు ఖాళీ చేయించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈనెల 30వ తేదీ నుండి వర్షాకాలం ముగిసే వరకు జిహెచ్ఎంసి ప్రాంతంలో ఎలాంటి కొత్త సెల్లార్ల నిర్మాణాలకు అనుమతి ఇవ్వకూడదని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే నిర్మించిన సెల్లార్ల విషయంలో రిటైనింగ్ వాల్ నిర్మాణం బారికేడ్లు నిబంధనల ప్రకారం జాగ్రత్త తీసుకునే విధంగా అంతేకాకుండా సెల్లార్లో నీరు నిలువకుండా సైట్లో యజమానులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఇంకా జిహెచ్ఎంసి ప్రాంతంలో శిథిలావస్థలో ఉన్న భవనాలు, సెల్లార్ తవ్వకాలు గుర్తింపు సర్వే సత్వరమే పూర్తి చేయాలని కమీషనర్ అధికారులను ఆదేశించారు. నియమ నిబంధనలు పాటించని వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జోనల్ కమిషనర్లు అనురాగ్ జయంతి, హేమంత్ కేశవ్ పాటిల్, అపూర్వ చౌహాన్, రవి కిరణ్, వెంకన్న తో పాటుగా హెడ్ ఆఫీస్ టౌన్ ప్లానింగ్ సి సి పి శ్రీనివాస్, అడిషనల్ సిసిపి గంగాధర్, వెంకన్న, జోనల్ టౌన్ ప్లానింగ్, సర్కిల్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

నర్సాపూర్, మే 29 (సమయం న్యూస్): నకిలీ విత్తనాలు విక్రయిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని నర్సాపూర్ మండల వ్యవసాయ అధికారిని దీపిక, ఎస్సై లింగం పట్టణంలోని విత్తన దుకాణదారులకు సూచించారు. మండల వ్యవసాయ అధికారిని దీపిక, ఎస్సై లింగం టాస్క్ ఫోర్స్ టీంగా ఏర్పడి నర్సాపూర్ పట్టణంలో పలు విత్తన దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎవరైన దుకాణాదారులు నిబంధనలను ఉల్లంఘించి విక్రయిస్తే వారిపై చర్యలు తప్పవని దుకాణాదారులకు తెలిపారు. విత్తనాలు, వాటి నాణ్యత, అదేవిధంగా స్టాక్ తదితర వివరాల రికార్డులను తనిఖీ చేశారు. దుకాణదారులు ఖచ్చితంగా లైసెన్సు కలిగి ఉండాలని, రైతులకు నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలని సూచించారు. డీలర్లు ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖకి రిపోర్టులు అందజేయాలని, స్టాక్ రిజిస్టర్లను ప్రతిరోజు అప్డేట్ చేయాలని ఆదేశించారు.



## నర్సాపూర్ ఆర్డిఓ ఎమ్మార్వోలకు విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానం

శివంపేట్ మే 29(సమయం న్యూస్) : శ్రీ గురు పీటం చారిటబుల్ ట్రస్ట్ గూడూర్ గ్రామం శివంపేట మండలం మెదక్ జిల్లా తెలంగాణలో మొట్టమొదటిసారిగా నిర్మించిన జగద్గురు శ్రీ దత్తాత్రేయ మహాస్వామి కలియుగ అవతార్ల మరియు గురు పరంపర అద్భుత దేవాలయము ఆది వృక్షాల సహిత పంచవటి శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో జూన్ 3 నుండి 5 వరకు జరిగే దివ్యమూర్తుల ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి రావలసిందిగా నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి తహసిల్దార్ శ్రీనివాస్ శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ గౌరవ సభ్యులు జి శ్రీనివాస్ గౌడ్, రాజ్యం బిక్షపతి జిల్లా రైతు రక్షణ సమితి నాయకులు మిరియాల చంద్రశేఖర్ కలిసి ఆహ్వానించడం జరిగినది. నర్సాపూర్ ఆర్డీఓ స్పందిస్తూ తప్పకుండా జూన్ 5 నాడు జరిగే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి వస్తామని తెలియజేశారు



## భవిష్యత్తులో ఒలంపిక్స్ లో పతాకం సాధించాలి

* **ఖేలో ఇండియా యూత్ నేషనల్ గేమ్స్**
* **వెయిట్ లిఫ్టింగ్ 89 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించిన జవాజి సాయివర్ధన్ కు శాలువతో సత్కారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

హైదరాబాద్ మే29( సమయం న్యూస్) : ఒలంపిక్స్ లో పతాకం సాధించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, జిల్లా నుండి పూర్తి సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జవాజి సాయి వర్ధన్ కు తెలిపారు. మే 4 నుండి 15 వరకు బీహార్ రాష్ట్రంలోని రాజగిరి లో నిర్వహించిన జాతీయస్థాయి ఖేలో ఇండియా యూత్ నేషనల్ గేమ్స్ లో తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించిన జవాజి సాయి వర్ధన్ వెయిట్ లిఫ్టింగ్ 89 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించిన జవాజి సాయివర్ధన్ గురువారం జిల్లా కలెక్టర్ ను ఆయన ఛాంబర్ లో కలిశారు. బంగారు పతకం సాధించినందుకు సాయి వర్ధన్ కు అభినందనలు తెలిపి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాయి వర్ధన్ గతంలో హిమాచల్ ప్రదేశ్ లో నిర్వహించిన యూత్ నేషనల్ క్రీడా పోటీలలో వెయిట్ లిఫ్టింగ్ పాల్గొని కాంస్య పతాకం సాధించారని భవిష్యత్తులో ఒలంపిక్స్ లో పతాకం సాధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి సుధాకర్, శిక్షకులు, తండ్రి శివకుమార్ అథ్లెట్ కోచ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరీలలో ఇందూరు భేష్

* **ఉమ్మడి జిల్లా సమీక్షలో జిల్లా ఇంచార్జి మంత్రి కితాబు**
* **భూభారతి, రాజీవ్ యువ వికాసం, ఖరీఫ్ సన్నద్ధతపై అధికారులకు దిశానిర్దేశం**
* **పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు**



నిజామాబాద్, మే 29( సమయం న్యూస్) : యాసంగి 2025 సీజన్ లో వరి ధాన్యం సేకరణతో పాటు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరీలో నిజామాబాద్ జిల్లా ముందంజలో నిలవడం అభినందనీయమని ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశంసించారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాలతో పోలిస్తే ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలలో నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల పనితీరు ఎంతో భేషుగ్గా ఉందని ప్రశంసించారు. గురువారం నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల అధికారులతో నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీతో కలిసి ఇంచార్జి మంత్రి జూపల్లి కీలక అంశాలపై సుదీర్ఘ సమీక్ష జరిపారు. యాసంగిలో వరి ధాన్యం సేకరణ, త్వరలో ప్రారంభం కానున్న ఖరీఫ్ సీజన్ కు సన్నద్ధత, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, భూభారతి అమలు తీరు, రాజీవ్ యువ వికాసం తదితర అంశాలతో పాటు తాగునీరు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంపై మంత్రి సమీక్ష నిర్వహించారు. శాసన సభ్యులు డాక్టర్ భూపతి రెడ్డి, మదన్ మోహన్ రావు, ధన్పాల్ సూర్యనారాయణ, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు రాజీవ్ గాంధీ హనుమంతు, ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, అన్ని శాఖలకు చెందిన ఉమ్మడి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు సమీక్షలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయా అంశాల వారీగా వివరాలను ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు ఇంచార్జి మంత్రి దృష్టికి తెచ్చారు. నిజామాబాద్ జిల్లాలో యాసంగిలో 4 .19 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేయగా, 11 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చాయని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వివరించారు. దీంతో 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుని 700 కొనుగోలు కేంద్రాల ద్వారా లక్ష్యానికి మించి ఇప్పటివరకు 8.21 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిపామని తెలిపారు. ఇందులో 80 శాతానికి పైగా 7.27 లక్షల మెట్రిక్ టన్నులు సన్న ధాన్యం ఉందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం విలువ రూ. 1907 కోట్లు కాగా, రైతుల ఖాతాలలో రూ. 1816 కోట్ల బిల్లు మొత్తాలను జమ చేయడం జరిగిందన్నారు. మరో 90 కోట్ల బిల్లు మొత్తాలను మూడు రోజులలో జమ చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ముందస్తు రుతుపవనాల రాక వల్ల కురుస్తున్న వర్షాలకు వరి ధాన్యం కొంత వరకు తడిసిందని, అయినప్పటికీ తడిసిన లక్షా 36 వేల బస్తాల ధాన్యాన్ని సైతం రైతుల నుండి సేకరించి మిల్లులకు తరలించామని అన్నారు. ఇంకనూ 60 వేల వరకు ధాన్యం బస్తాలను మిల్లులకు చేర్చాల్సి ఉందని వివరించారు. గత సంవత్సరం యాసంగిలో 4.25 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేయగా, ఈసారి దాదాపు రెట్టింపు స్థాయిలో సేకరించామని తెలిపారు. కామారెడ్డి జిల్లాలో 426 కొనుగోలు కేంద్రాల ద్వారా 3.77 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరించామని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ వివరించారు. 116 మిల్లులకు ధాన్యం నిల్వలను కేటాయించామని, రైతులకు 822 కోట్ల రూపాయల మేర బిల్లుల చెల్లింపులు జరిపామని, గతేడాది కంటే ఈసారి యాసంగిలో 30 శాతం అధికంగా ధాన్యం సేకరణ జరిగిందని అన్నారు. దీనిపై ఇంచార్జి మంత్రి జూపల్లి స్పందిస్తూ, ధాన్యం సేకరణలో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపడం వల్ల పెద్ద ఎత్తున ధాన్యం సేకరణ జరిగిందని, ప్రభుత్వం సన్నాలు క్వింటాకు రూ. 500 చొప్పున బోనస్ చెల్లిస్తుండడం వల్ల రైతులు పెద్ద ఎత్తున వరి సాగు చేస్తున్నారని హర్షం వెలిబుచ్చారు. ధాన్యం సేకరణ ప్రక్రియ చివరి దశకు చేరినందున, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చివరి గింజ వరకు కూడా సజావుగా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించి సకాలంలో మిల్లింగ్ జరిగేలా చూడాలన్నారు. కాగా, ఇదివరకు ధాన్యం నిల్వలు కేటాయించినప్పటికీ సీ.ఎం.ఆర్(కస్టమ్ మిల్లింగ్ రైస్) అందించడంలో విఫలమైన రైస్ మిల్లర్ల పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఉమ్మడి జిల్లా కలెక్టర్లకు సూచించారు. రెవెన్యూ రికవరీ యాక్టుతో పాటు నిబంధనల మేరకు కేసులు నమోదు చేయాలని, అవసరమైతే సదరు మిల్లులను వేలం వేసి సీఎంఆర్ నిధులను రాబట్టే దిశగా చర్యకు తీసుకోవాలని ఆదేశించారు. డిఫాల్ట్ మిల్లులపై ఇప్పటివరకు తీసుకున్న చర్యల గురించి సమగ్ర వివరాలతో నివేదిక అందించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై చర్చ సందర్భంగా, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం మినహా మిగతా సెగ్మెంట్లలో ఆశించిన విధంగా మంజూరీలు ఉన్నాయని మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లాలో 3569 మందికి ఇళ్లను మంజూరు చేయగా, 991 మంది నిర్మాణాలను ప్రారంభించారని, 454 నిర్మాణాలు బేస్మెంట్ దశను, 60 మంది గోడల నిర్మాణ దశలను పూర్తి చేసుకోగా వారికి నిబంధనలకు అనుగుణంగా డబ్బులు కూడా చెల్లించడం జరిగిందని అన్నారు. కాగా, లబ్దిదారులకు ఇసుక, మొరం వంటివి అందుబాటులో ఉండేలా చూడాలని, ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకునేలా లబ్దిదారులను ప్రోత్సహించాలని సూచించారు. గత ప్రభుత్వ అసంబంద్ధ విధానాల వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు నెలకొని ఉన్నప్పటికీ, తమ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం 22 వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తోందని, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతీ, యువకులకు స్వయం ఉపాధి కల్పించేందుకు రూ. 6 వేల కోట్ల సబ్సిడీని, మరో రూ. రెండు వేల కోట్లు బ్యాంకు లింకేజీ కింద అందిస్తున్నామని అన్నారు. రైతులకు 22 వేల కోట్ల రుణ మాఫీ వర్తింపజేశామని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన 16 మాసాలలోనే పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలులోకి తేవడం జరిగిందన్నారు. కాగా, రాజీవ్ యువ వికాసం పథకాన్ని పకడ్బందీగా అమలు చేసి, నిరుద్యోగ యువతకు బాసటగా నిలువాలని ప్రభుత్వ సంకల్పాన్ని నెరవేర్చాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని ఇప్పటికే పైలెట్ మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేసినందున, జూన్ 3 నుండి అన్ని మండలాల్లో విజయవంతంగా అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని మంత్రి దిశా నిర్దేశం చేశారు. త్వరలో ప్రారంభం కానున్న ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన రైతులకు సరిపడా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పిస్తూ అవసరమైన సలహాలు, సూచనలు అందించాలన్నారు. కాగా, నిజామాబాద్ అర్బన్ సెగ్మెంట్లో స్లమ్ ఏరియాలలో నివసించే నిరుపేదలకు భూ సేకరణ జరిపి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సూచించారు. రేకుల షెడ్లు, తాత్కాలిక గృహాలలో నివాసాలు ఉంటున్న వారిని గుర్తించి, ఇందిరమ్మ ఇళ్ల మంజూరీలో ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. లబ్దిదారులకు ఇబ్బందులు లేకుండా ఉచితంగా ఇసుక సరఫరా జరిగేలా, తక్కువ ధరకు ముడి సరుకులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. తాగునీటి పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలని, వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు పలు అంశాలను ప్రస్తావించగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర రైతు, వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, ఉమ్మడి జిల్లాకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్య జిల్లా గా గుర్తింపుకు ప్రతి ఒక్కరు సహకరించాలి

మెదకు మే 29(సమయం న్యూస్) : మాదకద్రవ్య రహిత జిల్లాగా మెదక్ జిల్లాను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఐడీవోసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి యాంటీ డ్రగ్ కమిటీ సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, చదువుపైనే దృష్టి సారించాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం లేకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలని, గంజాయి, మత్తు పదార్థాలు దరిచేరకుండా కళాశాల యాజమాన్యాలు, తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టాలన్నారు. డ్రగ్స్, మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు, ఆరోగ్య పరిస్థితుల గురించి వైద్యాధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు గురించి తెలియజేసేలా పోలీస్ యంత్రాంగం తరపున కృషి చేస్తున్నామన్నారు. నిరంతర తనిఖీలు నిర్వహించి గంజాయి మత్తు పదార్థాల రవాణాను అరికడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ రెవిన్యూ ,పోలీస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలి

* **ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన**
* **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగాం మే29(సమయం న్యూస్) : ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యే వరకు కేంద్రాల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. గురువారం, జిల్లాలోని రఘునాథపల్లి మండల కేంద్ర పరిధిలో, అలాగే కంచనపల్లి గ్రామ పంచాయతీలో పీఏసీఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు. ఈ నేపథ్యంలో ధాన్యం సంచుల్లో నింపే విధానం, వడ్ల బస్తాల తరలింపు ప్రక్రియను తనిఖీ చేశారు. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి, సత్వరమే పూర్తిచేయాలన్నారు. ధాన్యం రవాణాకు సరిపడా వాహనాలను అందుబాటులో పెట్టుకొని వడ్ల సంచుల ఎగుమతులు, దిగుమతులు వెంటనే జరిగేలా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. కురుస్తున్న వర్షాలను దృష్టిలో ఉంచుకొని కొనుగోళ్ల విషయంలో రైతులు అపోహలకు గురికావొద్దని, తడిసిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ మోసిన్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాసం పటిష్టంగా అమలు చేయాలి

* **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ మే29( సమయం న్యూస్) : నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేలా రాజీవ్ యువ వికాసం పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ లో రాజీవ్ యువ వికాసం పథకంపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా లబ్ధిదారుల జాబితా పై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాజీవ్ యువ



వికాసం పథకం ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అర్హులైన యువతను ఎంపిక చేసి, వారిని తగిన శిక్షణా కార్యక్రమాల ద్వారా అభివృద్ధి చేయాలన్నారు. ప్రతి శాఖ కూడా పరస్పర సమన్వయంతో పని చేసి ఈ పథకం ప్రయోజనాలు అర్హులకూ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున శాఖల వారీగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ లు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, జెడ్పి సీఈఓ గోవింద్, సంక్షేమ శాఖల అధికారులు శంకర్, అంబాజీ, శ్రీనివాస్, మోహన్ సింగ్, ఎల్ డి ఎం రాంగోపాల్, తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన క్రైమ్స్ ఏసిపి

వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్ విభాగం నూతన ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన సదయ్య గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషన్ మాట్లాడుతూ చోరీల నివారణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని సీపీ సూచించారు

# యాసంగి 2024-25 లో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు

* **తుది దశకు చేరిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ**
* **ఇప్పటి వరకు 1,39,261 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు**
* **22,348 మంది రైతులకు 276 కోట్ల 32 లక్షల రూ.లు మద్దతు ధర రైతుల ఖాతాల్లో జమ**
* **82 కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తి**
* **జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి.**

మహబూబ్ నగర్ మే29( సమయం న్యూస్): జిల్లాలో 202425 యాసంగి సీజన్ కు సంబంధించి గత సంవత్సరం యాసంగి కంటే రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం రైతుల నుండి సేకరణ చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. గత యాసంగి 202324 సీజన్ లో తేదీ 28.5.2024 నాటికి 23,926.48 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 4625 మంది రైతులకు 52.71 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. ఈ యాసంగి 2024 25లో 28.5.2025 తేదీ నాటికి జిల్లాలో



ఏర్పాటు చేసిన 192 ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ఇప్పటివరకు రైతుల నుండి రికార్డు స్థాయిలో 1,39,261 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 22,348 మంది రైతులకు 276 కోట్లు 32 లక్షలు చెల్లించడం జరిగిందని వెల్లడించారు. జిల్లాలో ఐ.కె.పి ద్వారా 109,పి. ఏ. సి.ఎస్ ద్వారా 82, మెప్మా ద్వారా 1 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇందులో దొడ్డు. రకం 45,679 మెట్రిక్ టన్నులు,సన్న రకం 93,581 మెట్రిక్ టన్నుల ధాన్యం మొత్తం 1,39,261 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇందుకు గాను జిల్లాలో 68 మిల్లులకు టాగ్ చేసి 1,38,112 మెట్రిక్ టన్నుల ధాన్యం ధాన్యం రవాణా చేయడం జరిగిందని అన్నారు.ఇప్పటికే ధాన్యం కొనుగోలు తుది దశకు చేరుకున్నట్లు,జిల్లాలో 82 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసి వేసినట్లు తెలిపారు. జిల్లాలో 26792 మంది రైతుల నుండి 323.09 కోట్ల విలువ గల 1,39,261 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు,ఇందులో 311.45 కోట్ల విలువ గల 1,34,244 మెట్రిక్ టన్నుల ధాన్యం అన్ లైన్ ప్రోక్యూర్ మెంట్ సిస్టం లో నమోదు చేసి 22,348 రైతులకు 1,19,103 మెట్రిక్ టన్నుల ధాన్యం కు సంబంధించి మద్దతు ధర గా 276.32 కోట్ల రూ.లు చెల్లించినట్లు వెల్లడించారు.సన్న బియ్యం కు మద్దతు ధర తో పాటు క్వింటాలుకు బోనస్ 500 రూ లు ప్రభుత్వం బోనస్ చెల్లిస్తున్నందున రైతులు ధాన్యం దళారులకు విక్రయించకుండ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల లోనే ధాన్యం విక్రయం చేసినట్లు తెలిపారు. సన్న రకం ధాన్యం సాగు కూడా గణనీయంగా పెరగడం గమనార్హం అన్నారు. సన్న రకం ధాన్యం కు 46.79 కోట్ల బోనస్ కు వెచ్చించడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే OPMS లో ఎంట్రీ చేసి వేగంగా ధాన్యం చెల్లింపులు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ధాన్యం సేకరణకు 42,02,611 గన్ని లు పోజిషన్ చేయగా 34,81,525 గన్ని లు కొనుగోలు కేంద్రాలు వినియోగించినట్లు తెలిపారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాలలో 1148 మెట్రిక్ టన్నులు ఉందని, ట్యాబు ఎంట్రీ కూడా 100% పూర్తి చేసి రైతుల ఖాతాలో పూర్తి డబ్బులు జమ చేయ నున్నట్లు తెలిపారు. జిల్లాలో మిగిలి ఉన్న ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు పూర్తిచేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. పండించిన ప్రతి ధాన్యం గింజ ప్రభుత్వము కొనుగోలు చేస్తుందని, అకాల వర్షాలకు రైతులు అధైర్య పడవద్దని,రైతులు,కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు. తీసుకోవాలని సూచించారు.




# మీసేవ కేంద్రాల నిర్వాహకులు నిర్దేశించిన రుసుం కంటే అదనంగా తీసుకోవద్దు

* **ఈ డి ఎం శ్రీకాంత్.**

జయశంకర్ భూపాల్ పల్లె, మే 29( సమయం న్యూస్) : మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు నిర్దేశించిన రుసుము కంటే అదనంగా తీసుకుంటే చర్యలు తీసుకుంటామని ఈడీఎం శ్రీకాంత్ తెలిపారు. గురువారం రేగొండ, గణపురం మండల కేంద్రాల్లోని మీ సేవా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సేవల అందుబాటు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే సంబంధిత అధికారులను సంప్రదించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు అంతరాయం లేకుండా సేవలు అందించాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే మీ సేవా కేంద్రాల కర్తవ్యమని తెలిపారు. మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు సంబంధించి ధరల పట్టిక ఏర్పాటు చేయాలని మీ సేవా కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా మీ సేవా కేంద్రాల పౌరులకు అందిస్తున్న సేవలను ఆరా తీశారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ

# వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

* **జిల్లా పాలనాధికారి రాజర్షి షా**

ఆదిలాబాద్ మే29(సమయం న్యూస్) : జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా పాలనాధికారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రభుత్వ ఆదేశాలమేరకు జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు ఆయా శాఖలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని సాయంత్రం 4.00 గంటలకు కల్చరల్ ప్రోగ్రాం ఏర్పాటు తో పాటు రాజీవ్ యువ వికాసం పథకం లో భాగంగా అదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల వారీగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. అలాగే అన్ని జంక్షన్ లో, కలెక్టరేట్ , తదితర ప్రాంతాలలో విద్యుత్ దీపాలతో అలంకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, rdo వినోద్ కుమార్, ఆయా శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.




# ఖరీఫ్ సన్నద్ధత పై సమీక్ష

* **జిల్లా ఇంచార్జీ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు.**

రంగారెడ్డి మే29( సమయం న్యూస్) : భూభారతి, రాజీవ్ యువ వికాసం, ఖరీఫ్ సన్నద్ధత పై అధికారులకు దిశానిర్దేశం చేసిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం భవనంలోని వీసీ హాల్ నందు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రభుత్వ చీఫ్ పట్నం మహేందర్ రెడ్డి తో కలిసి ఇందిరమ్మ కీలక అంశాలపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యాసంగి లో వరి ధాన్యం సేకరణ, త్వరలో ప్రారంభం కానున్న ఖరీఫ్ సీజన్ కు సన్నద్ధత, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, భూ భారతి చట్టం అమలు తీరు, రాజీవ్ యువ వికాసం తదితర అంశాలతో పాటు వాటిలోని లోటుపాట్లను శాసనసభ్యులు సూచించగా వాటిపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాజీవ్ యువ వికాసం పై పలువురు శాసన సభ్యులు బ్యాంకు స్కోరింగ్ లో ఇబ్బందులు పెడుతున్నందున అట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మంత్రిని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి ఇట్టి విషయాన్ని తీసుకెళ్లి రాజీవ్ వికాస్ పథకాన్ని పకడ్బందీగా అమలు అయ్యేలా చూస్తామని తెలిపారు. ఈ పథకాన్ని అమలు చేసి నిరుద్యోగ యువతకు బాసటగా నిలవాలని బ్యాంక్ అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని జూన్ మూడో తేదీ నుండి అన్ని మండలాల్లో విజయవంతంగా అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని మంత్రి కలెక్టర్లకు, అధికారులకు దిశా నిర్దేశం చేశారు రైతులకు సరిపడా ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని రైతులకు పంట సాగుపై అవగాహన కల్పిస్తూ అవగాహన కల్పిస్తూ సూచనలు సలహాలు అందజేయాలని అధికారులకు సూచించారు. రాజు యువ వికాసంలో ఆయా ప్రాంతాల్లో ప్రాధాన్యత ఉన్న యూనిట్లను ఎంపిక చేసి వారికి సరైన అవకాశం కల్పించాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు ప్రభుత్వ భూములు ఎక్కడైనా ఆక్రములకు గురైతే అటు విలువైన భూములను కాపాడాలని మంత్రి అన్నారు.

# పడవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు పటిష్టంగా నిర్వహించాలి

* **జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్**

సూర్యాపేట మే29( సమయం న్యూస్) : పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు జూన్ 3 నుండి 13 వరకు ప్రతిరోజు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహిస్తామని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు )సూర్యాపేట నందు 220 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) కోదాడ నందు 220 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. జూన్ 3 వ తేదీన మొదటి లాంగ్వేజ్ (తెలుగు ),జూన్ 4 న రెండవ లాంగ్వేజ్ (హిందీ ),జూన్ 5 న థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లీష్), జూన్ 6 న గణితం, జూన్ 9 న ఫిజికల్ సైన్స్, జూన్ 10 న బయోలాజికల్ సైన్స్,జూన్ 11 న సోషల్ స్టడీస్, జూన్ 12 న OSSC మెయిన్ లాంగ్వేజ్ 1 (సంస్కృతం & అరబిక్ ), జూన్ 13 న OSSC మెయిన్ లాంగ్వేజ్ 2(సంస్కృతం & అరబిక్ ) నిర్వహించడం జరుగుతుందని



తెలిపారు. తాసిల్దార్లు పరీక్షలు జరిగే ప్రాంతాలలో బి యన్ యస్ యస్ సెక్షన్ 163 విధించాలని, పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాలకు దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్ లను మూసి వేపించాలని సూచించారు. పదో తరగతి సప్లమెంటరీ పరీక్షల నిర్వహణలో ఎలాంటి తప్పులు దొరలకుండా నిర్వహించాలని,మాల్ ప్రాక్టీస్ లాంటి సంఘటనలకి అవకాశం లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు మంచిగా చదువుకొని పరీక్షలకి హాజరై ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.


# మూడు నెలల రేషన్ పంపిణీపై రేషన్ డీలర్లతో సమీక్ష

* **సమావేశం నిర్వహించిన తహసీల్దార్**

బోధన్ పట్టణం, మే 29, సమయం న్యూస్ : బోధన్ పట్టణ తహసీల్దార్ కార్యాలయంలో గురువారం తహసీల్దార్ విట్టల్ అధ్యక్షతన రేషన్ డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో రవాణా సమస్యలు తలెత్తే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని జూన్, జూలై, ఆగస్టు, మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఆహార లబ్ధిదారులకు ముందుగానే పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలిచ్చింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను పాటించి, రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇవ్వనున్నందున, బోధన్ పట్టణ రేషన్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి, రేషన్ పంపిణీ విధానంపై చర్చ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారుల ఆదేశాలు వచ్చిన వెంటనే స్పష్టమైన మార్గదర్శకాలు అందించనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. రేషన్ డీలర్లు మాట్లాడుతూ అధికారుల సూచనలను పాటించేందుకు సిద్ధంగా ఉన్నామని, సాంకేతిక సమస్యలు ఉంటే పరిష్కరించాలని కోరారు. లబ్ధిదారులకు సమర్థంగా సేవలందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

# మా సైన్యం మేల్కొనేలోపే భారత్ దాడి చేసింది - పాక్ ప్రధాని

ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్థాన్, పీవోకేలో దాడులు చేసిన భారత సైన్యం.. అనేక ఉగ్ర, సైనిక స్థావరాలను ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. ఈ దాడులు జరిగిన విషయాన్ని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అంగీకరించారు. పాక్ సైన్యం మేల్కొనేలోపే కీలక సైనిక స్థావరాలే లక్ష్యంగా బ్రహ్మోస్ క్షిపణులతో భారత్ మెరుపు దాడులు చేసిందన్నారు. వాస్తవానికి మే 10వ తేదీ తెల్లవారుజామున భారత్‌పై దాడులు చేసేందుకు తమ సైన్యం సిద్ధమైందని, అంతలోపే భారత క్షిపణులు తమ స్థావరాలపై విరుచుకుపడ్డాయన్నారు. ''భారత్ దాడులను దీటుగా తిప్పికొట్టాలని మే 9వ తేదీ రాత్రి మేం నిర్ణయించుకున్నాం. 10వ తేదీ తెల్లవారుజామున ప్రార్థనలు ముగిసిన వెంటనే.. 4.30 గంటలకు దాడులు చేసేందుకు మా సైన్యం సిద్ధమైంది. కానీ, మా ప్రణాళిక అమలుకు కొన్ని గంటల ముందే బ్రహ్మోస్ క్షిపణులతో భారత్ విరుచుకుపడింది. రావల్పిండి ఎయిర్‌పోర్టు సహా అనేక కీలకప్రాంతాలే లక్ష్యంగా దాడులు చేసింది'' అని ప్రధాని షరీఫ్ పేర్కొన్నారు. అజర్‌బైజాన్ పర్యటనలో భాగంగా ఓ



కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. దాడుల ప్రణాళిక గురించి ఆర్మీ చీఫ్ మునీర్ తనకు ముందస్తుగానే తెలియజేశారని అన్నారు. భారత దూకుడుతత్వం ఘర్షణను మరింత పెంచిందని ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేర్కొన్నారు. భారత్ దాడి చేసినప్పుడు దేశాన్ని రక్షించుకోవడం తప్పితే తమకు మరో మార్గం లేదన్నారు. కాల్పుల విరమణకు ఆర్మీ చీఫ్ మునీర్ సలహా ఇచ్చారని, ఈ ఘర్షణ మరింత ముదరకూడదనే ఉద్దేశంతో తాను కూడా అందుకు అంగీకరించానని చెప్పారు. పాక్ సైన్యం హెడ్‌క్వార్టర్ ఉన్న రావల్పిండిలోని నూర్‌ఖాన్, చక్వాల్‌లోని మురీద్, జాంగ్ జిల్లా షోర్కోట్‌లో ఉన్న రఫీకి వైమానిక స్థావరాలతోపాటు ఇతర ప్రావిన్సుల్లో భారత్ దాడులు చేసింది. ఇదిలాఉంటే.. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు ప్రపంచ దేశాల నుంచి మద్దతు కరవైంది. కేవలం తుర్కియే, చైనా, అజర్‌బైజాన్, ఇరాన్‌లు మాత్రమే మద్దతుగా నిలిచాయి. దీంతో విదేశీ బాటపట్టిన పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్.. ఆయా దేశాల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవలే ఇరాన్ సుప్రీం లీడర్‌తోనూ భేటీ అయ్యారు. ఇక్కడ కూడా భారత్‌పై విషప్రచారాన్ని పాక్ మానకపోవడం గమనార్హం.

## పాక్‌లో అణుపరీక్షల వార్షికోత్సవ ర్యాలీ
# నేతలతో కలిసి పాల్గొన్న ఉగ్రవాదులు...

పాకిస్థాన్‌లో నిర్వహించిన ర్యాలీలో లష్కరే తయ్యిబా ఉగ్రవాది, పహల్గాం ఉగ్రదాడి మాస్టర్‌మైండ్ సైఫుల్లా కసూరీ పాల్గొన్నాడు. దేశ అణు పరీక్షల వార్షికోత్సవం సందర్భంగా పాకిస్థాన్ మర్కజీ ముస్లిం లీగ్ ఆధ్వర్యంలో దీనిని నిర్వహించారు. లాహోర్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో పంజాబ్ అసెంబ్లీ ప్రావిన్షియల్ స్పీకర్ మాలిక్ అహ్మద్ ఖాన్‌తో కలిసి అతడు వేదిక పంచుకోవడం గమనార్హం. ఈ ర్యాలీలో భారత వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కసూరీ మాట్లాడుతూ ''తనను పహల్గాం ఉగ్రదాడికి మాస్టర్‌మైండ్‌గా నిందించడంతో.. ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఫేమస్ అయ్యాను'' అని వ్యాఖ్యానించాడు. దాదాపు 20 నిమిషాలపాటు సాగిన అతడి ప్రసంగంలో భారత్‌పై విషం చిమ్మాడు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత్ దాడిలో మరణించిన ఉగ్రవాది ముదస్సిర్ అహ్మద్ పేరిట పంజాబ్ ప్రావిన్స్‌లోని అల్లాఅబాద్‌లో పలు నిర్మాణాలు చేపడతానని చెప్పాడు. ఇదే ర్యాలీలో లష్కరే తయ్యిబా వ్యవస్థాపకుడు హఫీజ్ సయీద్ కుమారుడు మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది తల్హా సయీద్ కూడా పాల్గొన్నాడు. అతడు కూడా భారత వ్యతిరేకతను పెంచేలా ప్రసంగించాడు. తల్హా గతంలో లాహోర్ నుంచి నేషనల్ అసెంబ్లీ 122వ సీట్ నుంచి ఎన్నికల్లో నిలబడి ఓడిపోయాడు.

## అణు క్షిపణులపై ఇరాన్ దృష్టి: ఆస్ట్రియా నిఘా సంస్థలు

ఇరాన్ దీర్ఘశ్రేణి అణు క్షిపణులను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టిందని ఆస్ట్రియాకు చెందిన నిఘా సంస్థలు నివేదికలు ఇచ్చాయి. ''ప్రాంతీయంగా ఉన్న రాజకీయ లక్ష్యాలను బలంగా ముందుకు తీసుకెళ్లేందుకు.. ఇస్లామిక్ రిపబ్లిక్ పునర్ వ్యవస్థీకరణకు ఇరాన్ తీవ్రంగా యత్నిస్తోంది. అణ్వాయుధాలతో బయట దాడుల నుంచి రక్షణ పొందుతూ.. పశ్చిమాసియా చుట్టుపక్కల ఆధిపత్యాన్ని పెంచుకోవడం కోసం ప్రయత్నిస్తోంది. ఇరాన్ అణుకార్యక్రమం చాలా పురోగతి సాధించింది. దీంతోపాటు దాని అమ్ములపొదిలో సుదూర ప్రాంతాల్లో అణువార్ హెడ్‌లను ప్రయోగించగల సామర్థ్యం కూడా పెరుగుతోంది'' అని అందులో పేర్కొన్నారు. మొత్తం 211 పేజీల ఈ నివేదికలో 99 సార్లు ఇరాన్ నుంచి పొంచి ఉన్న ముప్పును ప్రస్తావించారు. వియన్నాలోని ఇరాన్ దౌత్యకార్యాలయం మొత్తం గూఢచారులతో నిండిపోయిందని ఆ నివేదిక పేర్కొంది. మరోవైపు అమెరికా డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసీ గబ్బార్డ్ అభిప్రాయానికి ఇది భిన్నంగా ఉంది. ఇటీవల ఆమె మాట్లాడుతూ.. అమెరికా నిఘావర్గాల అంచనా ప్రకారం అణుబాంబును ఇరాన్ ఇప్పటి వరకు తయారు చేయలేదని పేర్కొన్నారు.

# ఓలా ఎలక్ట్రిక్ నష్టం డబుల్.. అమ్మకాల్లోనూ క్షీణత

ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ నష్టాలు మరింత పెరిగాయి. గడిచిన ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో కంపెనీ రూ.870 కోట్ల నష్టాన్ని నమోదు చేసింది. అంతకుముందు ఏడాది ఇదే త్రైమాసికంలో ఈ మొత్తం రూ.416 కోట్లుగా ఉంది. సమీక్షా త్రైమాసికంలో కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం సైతం 62 శాతం మేర క్షీణించి రూ.611 కోట్లుగా నమోదైంది. ఇక వాహన విక్రయాలు సైతం తగ్గుముఖం పట్టాయి. 202324 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో 1.15 లక్షల యూనిట్లను ఓలా డెలివరీ చేయగా.. గడిచిన ఏడాది కేవలం 51,375 యూనిట్లు మాత్రమే విక్రయించింది. వార్షిక ప్రాతిపదికన ఎబిటా మార్జిన్ 9.3 శాతం నుంచి 78.6 శాతానికి తగ్గుముఖం పట్టింది. కన్సాలిడేటెడ్ మార్జిన్ సైతం 101.4 శాతానికి క్షీణించింది. జన్3 ప్లాట్‌ఫామ్ వెహికల్స్ కారణంగా ఓలా గ్రాస్ మార్జిన్లు 19.2



శాతానికి పెరిగాయి. ఈ వాహనాలు 20 శాతం అధిక పవర్‌ను, రేంజ్‌ను అందిస్తాయి. జనరేషన్2 వాహనాలతో పోలిస్తే 11 శాతం తక్కువ ఖర్చుతో ఇది సాధ్యమవుతుండడంతో మార్జిన్ల పెరుగుదలకు దోహదమయ్యాయి. ఒకప్పుడు ఎలక్ట్రిక్ వాహన విక్రయాల్లో అగ్రగామిగా ఉన్న ఓలా.. మే నెల విక్రయాల్లో మూడో స్థానానికి పడిపోయినట్లు తాజా గణాంకాలు చెబుతున్నాయి. ఎగ్జిక్యూషన్ సవాళ్లు, పరిశ్రమ వృద్ధి ఆశించిన మేర లేకపోవడం వంటి కారణాలతో మార్కెట్ వాటాను ఒత్తిళ్లు ఎదుర్కొంటున్నట్లు ఓలా పేర్కొంది. ఇక పూర్తి ఆర్థిక సంవత్సరానికి గానూ కంపెనీ 3.59 లక్షల యూనిట్లను విక్రయించింది. అంతకుముందు ఏడాది ఈ సంఖ్య 3.29 లక్షల యూనిట్లుగా ఉంది.





## రెండంకెల వృద్ధికి బంగారు ఆభరణాల వినియోగం



2026 ఆర్థిక సంవత్సరంలో దేశీయ బంగారు ఆభరణాల వినియోగం విలువ పరంగా రెండంకెల వృద్ధిని ప్రదర్శిస్తుందని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా (ICRA) అంచనా వేసింది. 2025 ఆర్థిక సంవత్సరంలో (ఇప్పటి దాక) బంగారం ధర 33 శాతం పెరిగింది. 2026లో కూడా ధరలు పెరుగుతూనే ఉంటాయని ICRA తెలిపింది. ఇక్రా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, గ్రూప్ హెడ్ జితిన్ మక్కర్ మాట్లాడుతు..ప్రణాళికాబద్ధమైన రిటైల్ విస్తరణ, అసంఘటిత విభాగం నుంచి మార్కెట్ వాటా లాభాలు దీనికి మద్దతు ఇస్తాయన్నారు. పెరుగుతున్న ధరల కారణంగా వినియోగం తగ్గుతున్నప్పటికీ, ఆర్థిక సంవత్సరంలో ఎక్కువ సంఖ్యలో ఉన్న శుభ దినాలు బంగారం డిమాండ్‌కు కొంత వరకు మద్దతు ఇస్తాయని ICRA భావిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో బంగారు ఆభరణాల వినియోగం విలువలో గణనీయమైన 28 శాతం పెరుగుదల కనిపించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కూడా ఇదే తరహా పెరుగుదల ఉంటుందని ICRA అంచనా వేస్తోంది. 2024 ఆర్థిక సంవత్సరంలో బంగారు కడ్డీలు, నాణేల వినియోగం 17 శాతం, 25 శాతం (వరుసగా) పెరిగింది. ఇది ప్రపంచ స్థూల ఆర్థిక అనిశ్చితి, పెరిగిన భౌగోళిక రాజకీయ, వాణిజ్య ఉద్రిక్తతల మధ్య పెట్టుబడిదారుల సురక్షిత ఆస్తుల విషయంలో బంగారం ప్రాధాన్యతను ప్రతిబింబిస్తుందని ICRA నివేదిక పేర్కొంది. బంగారు కడ్డీలు, నాణేల డిమాండ్ దాదాపు 10 శాతం పెరిగే అవకాశం ఉందని, ఇది మొత్తం బంగారం డిమాండ్‌లో 35 శాతం ఉంటుందని ICRA తెలిపింది.

# లావా నుంచి రెండు కొత్త మొబైల్స్.. ఫీచర్లు ఇవే

ప్రముఖ మొబైల్ తయారీ సంస్థ లావా బోల్డ్ సిరీస్ (Lava Bold series)లో రెండు కొత్త స్మార్ట్‌ఫోన్లను లాంచ్ చేసింది. బడ్జెట్ ధరలో వీటిని మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. బోల్డ్ ఎన్1 (Bold N1), బోల్డ్ ఎన్1 ప్రో (Bold N1 Pro) పేరిట విడుదల చేసింది. ఆకర్షణీయమైన లుక్, IP54 రేటింగ్‌తో తీసుకొచ్చింది.






**బోల్డ్ ఎన్1**

* 6.75 అంగుళాల హెచ్‌డీ డిస్‌ప్లే, 90Hz రిఫ్రెష్ రేటుతో తీసుకొచ్చారు.
* అక్టాకోర్ UNISOC ప్రాసెసర్‌తో వస్తోంది.
* 13 ఎంపీ ప్రధాన కెమెరా, 5 ఎంపీ సెల్ఫీ కెమెరా ఇచ్చారు.
* 5000mAh బ్యాటరీ, 10W ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది.
* ఆండ్రాయిడ్ 15 ఆధారంగా పనిచేస్తుంది.
* 4జీబీ+ 64జీబీ వేరియంట్ ధర రూ.5,999.
* టైటానియమ్ గోల్డ్, బ్లాక్ రంగుల్లో లభిస్తుంది.
* జూన్4 నుంచి వీటి విక్రయాలు ప్రారంభమవుతాయి.

**బోల్డ్ ఎన్1 ప్రో**

* 6.67 అంగుళాల హెచ్‌డీ+ డిస్‌ప్లేతో వస్తోంది. 120Hz రిఫ్రెష్ రేటు కలిగి ఉంటుంది.
* UNISOC T606 ఆక్టాకోర్ ప్రాసెసర్‌తో తీసుకొచ్చారు.
* ఆండ్రాయిడ్ 15తో వస్తోంది.
* 50 ఎంపీ ప్రధాన కెమెరా, 8 ఎంపీ సెల్ఫీ కెమెరా అమర్చారు.
* 5,000mAh బ్యాటరీ, 18W ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది.
* 4జీబీ +128జీబీ వేరియంట్ ధర రూ.6,799.
* రేడియంట్ బ్లాక్, వైట్ రంగుల్లో లభిస్తుంది.
* జూన్ 2 నుంచి వీటి విక్రయాలు ప్రారంభం అవుతాయి.



# గూగుల్ వెబ్‌సైట్‌లో ఇక పిక్సెల్ ఫోన్లు, వాచ్‌ల విక్రయం

గూగుల్ కంపెనీ తమ ఉత్పత్తులను భారత్‌లో నేరుగా విక్రయించేందుకు సిద్ధమైంది. అందులోభాగంగానే తన అధికారిక వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. ఇప్పటివరకు తన ఉత్పత్తుల విక్రయాల కోసం ఇతర ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై ఆధారపడిన కంపెనీ.. ఇకపై స్టోర్‌ల నుంచి నేరుగా డెలివరీ అందించనుంది. దేశంలో తన ఉనికిని బలోపేతం చేసే ప్రక్రియలో భాగంగా ఈ చర్యలు చేపట్టింది.ఇకామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్, టాటా గ్రూప్‌నకు చెందిన క్రోమా, రిలయన్స్ డిజిటల్ ద్వారా గూగుల్ ఇప్పటివరకు విక్రయాలను చేపట్టింది. తాజాగా ఆన్‌లైన్ స్టోర్‌ను ప్రారంభించింది. ఇకపై నేరుగా ఇక్కడి నుంచే గ్యాడ్జెట్లను కస్టమర్లకు అందించనుంది. ఇప్పటికే గూగుల్ వెబ్‌సైట్ యూజర్లకు అందుబాటులోకి వచ్చింది. అందులోకి వెళ్లి పిక్సెల్ స్మార్ట్‌ఫోన్‌లు, వాచ్‌లు, బడ్స్ నేరుగా గూగుల్ నుంచి కొనుగోలు చేయొచ్చు. భారత్‌లో నేరుగా విక్రయాలు ప్రారంభించడంపై గూగుల్ ఇండియా డివైజెస్ అండ్ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ మితుల్ షా ఆనందం వ్యక్తంచేశారు. పిక్సెల్ మొబైల్స్‌కు భారత్ కీలక మార్కెట్‌గా ఉందన్న ఆయన.. ఏఐ ఆధారిత పరికరాలతో పోర్ట్‌ఫోలియోను విస్తరించనున్నట్లు తెలిపారు.





# మూడో రోజు మహానాడు..
# పోటెత్తిన ..తెదేపా కార్యకర్తలు...



కడపలో అట్టహాసంగా జరుగుతున్న మహానాడు కార్యక్రమం కొనసాగుతోంది. మూడో రోజు భారీ బహిరంగ సభ నేపథ్యంలో వివిధ ప్రాంతాల నుంచి తెదేపా అభిమానులు, కార్యకర్తలు తరలి వస్తున్నారు.. ఆ చిత్రాలు చూసేయండి..















# అప్పుడు ధోనీపై ఎందుకు నిషేధం విధించలేదు?

* వీరేంద్ర సెహ్వాగ్



ఈ ఐపీఎల్ సీజన్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ ప్లేయర్ దిగ్వేశ్ రాఠీ నోట్‌బుక్ సంబరాలతో వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. హద్దులు దాటి సంబరాలు చేసుకున్నందుకుగాను రెండుసార్లు జరిమానాకు గురైన దిగ్వేశ్.. మూడోసారి కూడా ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడంతో మ్యాచ్ ఫీజులో 50 శాతం కోత విధించడంతో పాటు ఒక మ్యాచ్ నిషేధం విధించారు. భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ తాజాగా ఈ విషయాన్ని ప్రస్తావించారు. ధోనీ, కోహ్లీలాంటి సీనియర్ల ఆటగాళ్లు హద్దులు దాటితే మాత్రం బీసీసీఐ నిషేధం విధించలేదని వ్యాఖ్యానించారు. ఐపీఎల్‌లో తొలి సీజన్ ఆడుతున్న దిగ్వేశ్ విషయంలో బీసీసీఐ ఇంత కఠినమైన నిర్ణయం తీసుకోకుండా ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. 'దిగ్వేశ్‌పై నిషేధం కాస్త కఠినంగానే ఉందని అనుకున్నాను. ఈ కుర్రాడికి ఐపీఎల్‌లో ఇదే మొదటి సీజన్. ఎంఎస్ ధోనీ మైదానంలోకి దూసుకెళ్లాడు. అప్పుడు అతనిపై నిషేధం విధించలేదు. విరాట్ కోహ్లీ ఎన్నోసార్లు అంపైర్లతో తీవ్ర వాగ్వాదానికి దిగాడు. అతనిపై కూడా బ్యాన్ విధించలేదు. కాబట్టి.. దిగ్వేశ్ విషయంలో కూడా ఇలానే వ్యవహరించాల్సింది. ఎందుకంటే అతను యువ ఆటగాడు, ఇప్పుడిప్పుడే గుర్తింపు దక్కించుకుంటున్నాడు. తర్వాత అతను దూకుడు తగ్గించొచ్చు' అని సెహ్వాగ్ వివరించాడు. మైదానంలో ఎప్పుడూ ప్రశాంతంగా కనిపించే ధోనీ 2019 సీజన్‌లో ఓ మ్యాచ్ సందర్భంగా కోపోద్రిక్తుడయ్యాడు. చెన్నై, రాజస్థాన్ మధ్య జరిగిన మ్యాచ్‌లో నో బాల్ (హైట్) విషయంలో ధోనీ కోపంగా డగౌట్ నుంచి మైదానంలోకి దూసుకొచ్చి అంపైర్లతో వాగ్వాదానికి దిగాడు. అప్పట్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ధోనీ ఐపీఎల్ (IPL) ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడంతో అతనికి మ్యాచ్ ఫీజులో 50 శాతం జరిమానా విధించారు.

## ఆస్ట్రేలియా VS ఇండియా.. మహిళల జట్టు వన్డే సిరీస్ షెడ్యూలు విడుదల

స్వదేశంలో భారత మహిళల జట్టుకు, ఆస్ట్రేలియా వుమెన్స్ టీమ్‌తో సెప్టెంబర్‌లో మూడు వన్డే మ్యాచ్‌లు జరగనున్నాయి. దీనికి సంబంధించిన షెడ్యూలును బీసీసీఐ (BCCI) విడుదల చేసింది. సెప్టెంబర్ 14న ప్రారంభమయ్యే ఈ సిరీస్ చెన్నైలోని చిదంబరం స్టేడియంలో జరగనుంది. ఈ ఏడాది చివర్లో జరగనున్న మహిళల వన్డే ప్రపంచ కప్ కోసం ఇరు జట్ల సన్నాహాల్లో భాగంగా ఈ సిరీస్ నిర్వహించనున్నారు. ఈ మ్యాచ్‌లన్నీ చెన్నై వేదికగా మధ్యాహ్నం 1: 30 గంటలకు ప్రారంభంకానున్నాయి.


* **ఇండియా VS ఆస్ట్రేలియా వన్డే సిరీస్ షెడ్యూలు**

* మొదటి వన్డే: సెప్టెంబర్ 14
* రెండో వన్డే సెప్టెంబర్ 17
* మూడో వన్డే సెప్టెంబర్ 20

ఈ సిరీస్‌లో విజయం సాధించి, వన్డే వరల్డ్ కప్‌లో రెట్టించిన ఉత్సాహంతో పాల్గొనాలని భారత మహిళ జట్టు ఆకాంక్షిస్తోంది. 2007 సంవత్సరం నుంచి చెపాక్ స్టేడియం మహిళల వన్డే మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇస్తోంది. ఈ మైదానంలో మొదటగా భారత్, న్యూజిలాండ్, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా మధ్య వన్డే సిరీస్ జరిగింది. ఇటీవలే మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌కూ చెపాక్ స్టేడియం వేదికైంది. గత సంవత్సరం భారత్, దక్షిణాఫ్రికా మధ్య ఒక టెస్ట్ మ్యాచ్ సైతం ఈ మైదానంలోనే జరిగింది. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు వన్డే ఫార్మాట్‌లో భారత జట్టు చక్కటి ప్రదర్శనలు కనబరుస్తూ వస్తోంది. జనవరిలో స్వదేశంలో ఐర్లాండ్‌ను మట్టికరిపించింది.




## బేబీ బంప్‌తో ఇలియానా




టాలీవుడ్ టాప్ హీరోయిన్ గా వెలిగిన ఇలియానా రెండో సారి తల్లి కాబోతోంది. ఆమె తన పెరుగుతున్న బేబీ బంప్ ఫొటోను షేర్ చేసింది. ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ఒక బ్లాక్ అండ్ వైట్ ఫోటోను పోస్ట్ చేసిందామె. అందులో ఆమె మరో గర్భవతైన స్నేహితురాలితో కలిసి నవ్వుతూ నిలబడి ఉన్నారు. ఇద్దరూ తమ బేబీ బంప్‌లను గర్వంగా చూపిస్తూ పోజులిచ్చారు. ఇలియానా నలుపు రంగు దుస్తులు ధరించగా, ఆమె స్నేహితురాలు లైట్ కలర్ డ్రెస్సులో మెరిసింది. ఈ ఫొటోలకు బేబీ బంప్స్ అని క్యాప్షన్ ఇచ్చింది. ఇలియానా 2023లో మైఖేల్ డోలన్‌ను పెళ్లి చేసుకున్నారు. అదే సంవత్సరంలో ఏప్రిల్‌లో ఆమె తన మొదటి గర్భధారణను ప్రకటించారు. ఆ తర్వాత ఆగస్టులో ఆమె కుమారుడి పుట్టిన వార్తను పంచుకుంది. ఇలియానా చివరిసారిగా షీర్షా గుహా ఠాకుర్తా దర్శకత్వంలో వచ్చిన రొమాంటిక్ కామెడీ డ్రామా 'డో ఔర్ డో ప్యార్' చిత్రంలో నటించింది.

## వినాయక చవితికి మాస్ జాతర

మాస్ మహారాజా రవితేజ, డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల జంటగా నటిస్తున్న సినిమా 'మాస్ జాతర'. భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీని సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ బ్యానర్లపై నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన గ్లింప్స్, పాటల ద్వారా ఇది పూర్తిస్థాయి మాస్ ఎంటర్టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోందని స్పష్టమవుతోంది. ఇప్పుడు ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకొని, పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. తాజాగా చిత్ర బృందం సినిమా విడుదల తేదీని అధికారికంగా ప్రకటించింది. వినాయక చవితి సందర్భంగా ఈ చిత్రం ఆగస్టు 27న విడుదల కానుంది. విడుదల తేదీ సమీపంలో మరో పెద్ద సినిమా లేకపోవడం వల్ల, మాస్ జాతరకు సోలో రిలీజ్ విండో దక్కినట్లయింది. ఈ చిత్రానికి సంగీతాన్ని భీమ్స్ సిసిరోలియో అందిస్తున్నారు. ప్రముఖ నటులు కూడా ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు.



## జూన్ 6న రాజాసాబ్ టీజర్?

డార్లింగ్ హీరో ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న మూవీ రాజాసాబ్. ఏప్రిల్ లో రిలీజ్ అవుతుందన్న చిత్రం రిలీజ్ కాకపోవడంతో? ఆ సినిమా గురించి మళ్లీ పెద్దగా డిస్కషన్ జరగలేదు. రిలీజ్ అయినప్పుడే చూసుకుందాం అన్న ధోరణిలో అభిమానులంతా సైలెంట్ అయిపోయారు. తాజాగా 'రాజాసాబ్' అభిమానులకు ఓ గుడ్ న్యూస్. ఈ సినిమా టీజర్ జూన్ 6న రిలీజ్ చేస్తున్నట్లు తెలిసింది. దీంతో టీజర్ ఎలా ఉండబోతుంది? అన్న ఆసక్తి అభిమానుల్లో మొదలైంది. ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటికే ప్రభాస్ లుక్...కొన్నిగ్లింప్స్ రిలీజ్ అయ్యాయి. వాటికి మంచి రెస్పాన్స్ వచ్చింది. మారుతి కంటెంట్ పై వాటితోనే బజ్ తీసుకొచ్చాడు. కానీ సినిమా డిలే అయ్యే సరికి ఆ బజ్ కూడా తగ్గిపోతుంది. ఈ సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. సంజయ్ దత్, రిద్దీకుమార్, యోగి బాబు, మురళీ శర్మ, అనుపమ్ ఖేర్, వెన్నెల కిషోర్ ఇతర తారాగణంగా ఉన్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న రొమాంటిక్, కామెడీ, హర్రర్ సినిమాలో ప్రభాస్ ద్విపాత్రాభినయం చేస్తున్నాడు.



## విశాఖలో 'థగ్ లైఫ్' ప్రీ రిలీజ్ ఈవెంట్

విశాఖ: ప్రముఖ నటుడు కమల్‌హాసన్ హీరోగా మణిరత్నం తెరకెక్కించిన సినిమా 'థగ్ లైఫ్'. త్రిష హీరోయిన్. శింబు, నాజర్, అశోక్ సెల్వన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. జూన్ 5న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఏర్పాటు చేశారు.











## రామాయణానికి హాలీవుడ్ స్టంట్ మాస్టర్

బాలీవుడ్ నటుడు రణబీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న సినిమా రామాయణం . నితీష్ తివారి డైరెక్షన్, నమిత్ మల్హోత్రా నిర్మాణంలో రూపొందుతున్న ఈ చిత్రం మొదటి భాగం 2026లో దీపావళికి ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. రెండో భాగాన్ని 2027 దీపావళికి విడుదల చేస్తారు. ఈ సినిమాలో రాకింగ్ స్టార్ యష్ రావణుడి పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ భారీ ప్రాజెక్టు ఇప్పటికే గాసిప్స్‌తో అభిమానులను ఆకర్షించగా తాజాగా వచ్చిన అప్‌డేట్ మరింత హైప్ క్రియేట్ చేస్తోంది. హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్ గై నారిస్ ఈ సినిమాలోని యాక్షన్ సన్నివేశాలను తీర్చిదిద్దనున్నాడు. ఈ యాక్షన్ సీక్వెన్స్‌లు రావణుడి పాత్రకు కొత్త డైమెన్షన్‌ను తీసుకొస్తాయని టీమ్ భావిస్తోంది. గై నారిస్ డిజైన్ చేసే యాక్షన్ సీక్వెన్స్‌లు యుద్ధ సన్నివేశాలను మరో స్థాయికి తీసుకెళ్లనున్నాయి. ఈ సన్నివేశాలను ముంబైలోని ఓ భారీ సెట్‌లో చిత్రీకరించనున్నారు. ఇందుకోసం టీమ్ ఇప్పటికే సన్నాహాలు మొదలు పెట్టింది.

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131.